వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA


రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 37 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగస్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-




## ఈ శుభవార్తను ప్రకటించడంపై తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి హర్షం వ్యక్తం



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్
నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

### తెలంగాణలో ఉత్సవాలకు తీపికబురు..

### తెలంగాణలో పండుగలకు విద్యుత్ భారం తొలగింపు..

### గణేశ్, దుర్గా మండపాలకు ఉచిత విద్యుత్

**హైదరాబాద్**

తెలంగాణలో పండుగ వాతావరణం నెలకొన్న వేళ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ నిర్వాహకులకు ఒక తీపికబురు అందించింది. వినాయక చవితి, దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసే గణేశ్, దుర్గామాత మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని, అయితే నిర్వాహకులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొంది ఉండాలని స్పష్టం చేసింది. ఈ శుభవార్తను ప్రకటించడంపై తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 27వ తేదీ నుంచి గణేశ్ చతుర్థి ఉత్సవాలు ప్రారంభం కానుండటంతో ప్రభుత్వ నిర్ణయంపై నిర్వాహకులు, భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాజధాని హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో మండపాల ఏర్పాటు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ముఖ్యంగా, తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహ నిర్మాణ పనులు తుది ఘట్టానికి చేరుకున్నాయి. ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను ప్రకటించడంతో ఈ ఏడాది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో మండపాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గనుంది. తరిగోపుల మహేందర్ వంటి ప్రజా ప్రతినిధులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఇది ప్రజలకు ప్రభుత్వం పట్ల ఉన్న అంకితభావాన్ని తెలియజేస్తుందని అన్నారు.

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 38 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



## కమ్యూనిస్టు యోధునికి కన్నీటి వీడ్కోలు

భౌతికకాయానికి తెలంగాణ, ఏపీ సీఎంలు రేవంత్, చంద్రబాబు ఘన నివాళులు

- సురవరం సేవలను స్మరించుకున్న పలువురు నేతలు, వామపక్ష శ్రేణులు
- డిప్యూటీ సీఎం భట్టి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళి
- అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర
- గాంధీ ఆస్పత్రికి భౌతికకాయం అప్పగింత

హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) అగ్రనేత, ఆ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకరరెడ్డికి పలువురు జాతీయ, రాష్ట్ర నేతలు, వామపక్ష శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు. ఎర్రజెండా ముద్దుబిడ్డగా దేశానికి, ప్రజలకు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. సురవరం ఆశయాల సాధనకు కంకణబద్ధులవుతామంటూ ప్రతినబూనారు. 'జోహార్.. జోహార్.. సురవరం, సాధిస్తాం మీ ఆశయాలను, వర్ధిల్లాల్లి ఎర్రజెండా' అంటూ వామపక్ష నేతలు ఆయనకు రెడ్ సెల్యూట్ చేశారు. శుక్రవారం రాత్రి కన్నుమూసిన సురవరం భౌతికకాయాన్ని ఆయన కుమారుడు నిఖిల్ అమెరికా నుంచి రావాల్సి ఉన్నందున ఆదివారం ఉదయం వరకు గచ్చిబౌలిలోని ఓ ఆస్పత్రి మార్చురీలో ఉంచిన విషయం తెలిసిందే. ఆదివారం ఉదయం 9.30 గంటలకు అక్కడి నుంచి భౌతికకాయాన్ని హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం -మిగతా 3 లో






## బీసీ రిజర్వేషన్లపై న్యాయ సలహాకు కసరత్తు

- మంత్రుల కమిటీ భేటీ
- ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణుల్ని కలవాలని నిర్ణయం



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలనేదానిపై మంత్రుల కమిటీ కసరత్తు ప్రారంభించింది. రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా తలెత్తనున్న అంశాలపై ఢిల్లీలోని ప్రముఖ న్యాయ నిపుణుల సలహాలను తీసుకోవాలని మంత్రుల కమిటీ నిర్ణయించింది. ఆ మేరకు అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డితో ఫోన్‌లో సంప్రదించారు. ఆయన తన అభిప్రాయాన్ని -మిగతా 3 లో




## తొలిసారి రుణం కోరేవాళ్లకు సిబిల్ స్కోర్ తప్పనిసరి కాదు!

- క్రెడిట్ రిపోర్టులపై రూ.100కు మించి వసూలు చేయరాదు
- కేంద్ర ప్రభుత్వం స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ

బ్యాంకుల నుంచి మొదటిసారి రుణాన్ని తీసుకునేవారికి 'సిబిల్ స్కోర్' తప్పనిసరి కాదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. క్రెడిట్ స్కోర్ తక్కువ లేదా జీరో ఉందన్న కారణంతో, బ్యాంకు రుణాన్ని తొలిసారి కోరుతున్న వారి దరఖాస్తులను తిరస్కరించరాదని కేంద్రం తెలిపింది. అయితే, దరఖాస్తుదారుల నేపథ్యాన్ని తెలుసుకునేందుకు తనిఖీలు చేయాల్సిందేనని బ్యాంకులకు సూచించింది. -మిగతా 3 లో

## లైఫ్ సైన్సెస్ - మెడికల్ హబ్‌గా తెలంగాణ

తయారీ రంగం ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం

- ప్రకృతి ఉత్తమ గురువు.. నేర్చుకోవాలిగానీ తప్పుచేయొద్దు
- బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్-2025 సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

ప్రజా స్వేచ్ఛ -హైదరాబాద్



లైఫ్ సైన్సెస్, మెడికల్ హబ్‌గా తెలంగాణ నిలిచిందనీ, ఇప్పుడు తయారీ రంగం ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో జరిగిన బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్(ఆసియా-పసిఫిక్)-2025లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ బయోడిజైన్ ఉపయోగించి వైద్య ఉత్పత్తుల ఆవిష్కరణల సదస్సులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. మనం రూపొందించే దేనిలోనైనా ప్రయోజనం, పనితీరు, రూపం ప్రాథమిక అంశాలుగా ఉంటాయనీ, దేవుడు గొప్ప డిజైనర్..ప్రకృతి ఉత్తమ గురువు అని చెప్పారు. ప్రకృతి నుంచి నేర్చుకోవాలిగానీ తప్పులు చేయొద్దని సూచించారు. కృత్రిమ మెదడును సృష్టించడానికి సహజ మెదడును ఉపయోగించిన విషయాన్ని గుర్తుచేశారు. -మిగతా 3 లో

## రాజ్యాంగం నిర్దేశించిన అధికారాల పరిధిని తుంగలో తొక్కడమే



- 'బుల్డోజర్ న్యాయం'పై సీజేఐ గవాయ్ ఆగ్రహం
- కార్యనిర్వాహక వర్గం జడ్జిగా వ్యవహరిస్తే.. కోర్టుల జోక్యం తప్పనిసరి!
- చట్టపర ప్రక్రియ పాటించకుండా ఇండ్ల కూల్చివేత తగదని స్పష్టీకరణ


న్యూఢిల్లీ, ఆగస్టు 24

దేశంలో కొన్ని రాష్ట్రాల్లో అమలవుతున్న 'బుల్డోజర్ న్యాయం'పై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ నిశితంగా విమర్శించారు. ఇది రాజ్యాంగం నిర్దేశించిన అధికారాల పరిధిని తుంగలోకి తొక్కడమేనని అన్నారు. న్యాయ పాలనాధికారాన్ని కూడా తానే నిర్వహిస్తూ కార్యనిర్వహక వ్యవస్థ వ్యవహరిస్తున్నందున న్యాయస్థానం జోక్యం తప్పనిసరైందని పేర్కొన్నారు. నేరాలకు పాల్పడిన వారి ఇళ్లను ఏకపక్షంగా బుల్డోజ్ చేసిన అనేక జిల్లా పరిపాలనా చర్యలు చట్టపాలన, రాజ్యాంగబద్ధమైన అధికారాల విభజన భావం మూలాన్ని దెబ్బతీశాయని ఆయన అన్నారు. గోవా హైకోర్టు బార్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో శనివారం ఆయన మాట్లాడుతూ కార్యనిర్వాహక వర్గం తనకు తానుగా -మిగతా 3 లో

## రష్యా అణు విద్యుత్తు కేంద్రంపై ఉక్రెయిన్ దాడి

- ధ్వంసమైన ట్రాన్స్‌ఫార్మర్, భారీయెత్తున మంటలు

కీవ్



ఒక వైపు 34వ స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకుంటున్న ఉక్రెయిన్ మరో వైపు రష్యాలోని పశ్చిమ కుర్స్క్ ప్రాంతంలోని అణు విద్యుత్తు కేంద్రంపై డ్రోన్లతో దాడి చేసింది. ఈ విషయాన్ని రష్యా అధికారులు నిర్ధారించారు. ఉక్రెయిన్ ప్రయోగించిన 95 డ్రోన్లను తమ రక్షణ వ్యవస్థలు సమర్థంగా అడ్డుకుని ధ్వంసం చేశాయని చెప్పారు.తమ పవర్, ఎనర్జీ -మిగతా 3 లో

## వచ్చేది బై ఎలక్షన్ కాదు. కాంగ్రెస్‌కు బైబై ఎలక్షన్



దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికల్లో గెలవాలి

- ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కేటీఆర్ సవాల్
- 20 నెలల్లో రేవంత్‌రెడ్డి చేసిందేమిటో ప్రజలకు చెప్పి ఉప ఎన్నికలకు వెళ్లాలి
- పార్టీ మారిన ఎమ్మెల్యేల్లో సుప్రీంకోర్టు తీర్పుతో ఓటమి భయం పట్టుకున్నది
- కాంగ్రెస్ నేతల వసూళ్లకే హైడ్రా: కేటీఆర్

హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి, దమ్ముంటే ఉపఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన 20 నెలల పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిన మంచిని చూపించి, ఉప ఎన్నికలకు వెళ్లాలని సవాల్‌చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ఓటమి భయం పట్టుకున్నదని వ్యాఖ్యానించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధ్యక్షతన ఆదివారం జరిగిన శేరిలింగంపల్లి -మిగతా 3 లో




## బీసీ బిల్లు ఆమోదించండి

- అమిత్‌షాకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విజ్ఞప్తి
- పరిశీలిస్తాం : అమిత్‌షా

హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

ఢిల్లీలో జరుగుతున్న స్పీకర్ల సదస్సులో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ప్రారంభోపన్యాసం తర్వాత తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్..కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కలిసి బీసీ రిజర్వేషన్ల బిల్లు అంశాన్ని ప్రస్తావించారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లు ఇంకా కేంద్రం వద్ద పెండింగ్‌లోనే ఉందని స్పీకర్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రత్యేకంగా మిమ్ముల్ని కలిశారని గుర్తు చేశారు. -మిగతా 3 లో



## అమెరికా చదువులపై అనిశ్చితి!


- జూలైలో సగానికి తగ్గిన భారత విద్యార్థులు
- ట్రంప్ సర్కారు విధానాలే కారణం

న్యూఢిల్లీ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల వల్ల స్టూడెంట్ వీసాలపై అమెరికాకు వెళ్లేవారి సంఖ్య జూలైలో దారుణంగా తగ్గిపోయింది. జూలైలో కేవలం సుమారు 79,000 మంది మాత్రమే అమెరికాకు వెళ్లారు. 2025లో నెలవారీ గణాంకాలను పరిశీలించినపుడు జూలైలోనే అత్యధికంగా 28 శాతం తగ్గుదల కనిపించింది. భారత్ నుంచి వెళ్లే విద్యార్థులు 46 శాతం మేరకు తగ్గిపోగా, చైనా నుంచి వెళ్లేవారు 26 శాతం వరకు తగ్గిపోయారు. నిరుటితో పోల్చుకున్నపుడు వరుసగా నాలుగో నెలలో ఈ తగ్గుదల నమోదైంది. యూఎస్ ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేషన్ డాటాను విశ్లేషించిన బ్లూమ్‌బెర్గ్ -మిగతా 3 లో

# తొలి ఎయిర్‌డ్రాప్ టెస్ట్ సక్సెస్

## గగన్‌యాన్ మిషన్‌లో కీలక ముందడుగు



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

ప్రతిష్ఠాత్మక తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్' దిశగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో ముఖ్యమైన ముందడుగు వేసింది. ఈ మిషన్ కోసం రూపొందించిన పారాచూట్ ఆధారిత డీసెలరేషన్ వ్యవస్థ మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్ట్ (ఐఏడీటీ-01)ను ఇస్రో విజయవంతంగా నిర్వహించింది.వ్యోమగాములు సురక్షితంగా భూమికి తిరిగి రావడానికి అవసరమైన భద్రతా యంత్రాంగాన్ని ధ్రువీకరించడంలో కీలకమైన ఘట్టంగా ఈ పరీక్ష నిలిచింది. ఈ ప్రయోగాన్ని భారత వైమానిక దళం (ఐఏఎఫ్), డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో), భారత నౌకాదళం, ఇండియన్ కోస్ట్ గార్డ్ వంటి ప్రముఖ సంస్థల సహకారంతో నిర్వహించారు. అంతరిక్షం నుంచి తిరిగి భూవాతావరణంలోకి ప్రవేశించిన తరువాత, వ్యోమగాముల క్రూ మాడ్యూల్‌ను నియంత్రిత వేగంతో భూమిపై దించడానికి ఈ పారాచూట్ వ్యవస్థ చాలా అవసరం. ఈ పరీక్ష సమయంలో ఒక విమానం నుంచి నమూనా మాడ్యూల్‌ను కిందకు వదలగా, అది కొత్తగా అభివృద్ధి చేసిన పారాచూట్ సహాయంతో సురక్షితంగా భూమిపైకి దిగింది. ఈ పరీక్ష ద్వారా పారాచూట్ పనితీరు విజయవంతమైంది. మాడ్యూల్ విడుదలైన తరువాత డ్రోగ్ పారాచూట్, ఆ తర్వాత ప్రధాన పారాచూట్ విచ్చుకుని, సురక్షితంగా ల్యాండ్ అయ్యే వరకు వేగాన్ని నియంత్రించడం వంటి ప్రక్రియలు సజావుగా జరిగాయి. మానవసహిత యాత్రకు ఇస్రో సిద్ధమవుతున్న తరుణంలో ఈ విజయం సంస్థ విశ్వాసాన్ని మరింత పెంచింది. 2028లో భారత్ చేపట్టే మానవసహిత యాత్రతో స్వతంత్రంగా వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపగల నాలుగో దేశంగా భారత్ అవతరిస్తుంది.

# జార్ఖండ్ మాజీ సీఎం చంపాయ్ సోరెన్‌కు గృహ నిర్బంధం..



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

ప్రభుత్వ ఆస్పత్రి కోసం భూసేకరణ చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ గిరిజన సంస్థలు నిరసనలకు పిలుపునివ్వడంతో.. జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ ను ఆదివారం గృహనిర్బంధం లో ఉంచారు. రాంచీకి వెళ్తుండగా మార్గమధ్యలోనే చంపాయ్ సోరెన్ కుమారుడు బాబూలాల్ సోరెన్, అతని మద్దతుదారులను కూడా నిర్బంధంలోకి తీసుకున్నారు.గిరిజన సంస్థల నిరసనల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ముందు జాగ్రత్తగా చంపాయ్ సోరెన్‌ను హౌస్ అరెస్టు చేసినట్టు రాంచీ నగర డీఎస్పీ కేవీ రామన్ తెలిపారు. గిరిజన సంస్థల నిరసనలను దృష్టిలో ఉంచకుని రాంచిలో భద్రతను కట్టుదిట్టం చేశారు. వ్యూహాత్మక ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీనికి ముందు చంపాయ్ సోరెన్ మీడియా సమావేశంలో జేఎంఎం ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గిరిజన భూములను ప్రభుత్వం ఆక్రమించుకుంటోందని ఆరోపించారు. రాంచీ నగ్రీ ఏరియాలో రూ.1000 కోట్లతో రిమ్స్-2 ఆసుపత్రి కోసం బలవంతంగా గిరిజనుల భూములు లాక్కున్నారని, వారికి పరిహారం కానీ, భూములు ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడం కానీ జరగలేదని చంపాయ్ సోరెన్ ఆరోపించారు. తాము ఆసుపత్రి ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదని, రాంచీలో నిరుపయోగంగా ఎన్నో ఎకరాల భూములున్నాయని, అక్కడ ఆసుపత్రి కట్టవచ్చని అన్నారు. రాష్ట్రంలో గిరిజనులను టార్గెట్ చేస్తున్నారని, హక్కుల కోసం అడిగితే ప్రాణాలు తీస్తున్నారని ఆరోపించారు. పలుమార్లు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి, పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్న సూర్య హన్నాను అరెస్టు చేసి ఎన్‌కౌంటర్‌లో చంపేశారని, ఆయన గిరిజనుడు కావడమే ఇందుకు కారణమని చంపాయ్ సోరెన్ మండిపడ్డారు. ఈ భూమికి యజమానులమని తాము చెప్పుకుంటున్నామని, కానీ అసలైన చేదు నిజం ఏమిటంటే రేషన్ కార్డు మీద వచ్చే 5 కేజీల బియ్యంపై ఆధారపడి బతుకుతున్నామని అన్నారు. ఆ బియ్యం కోసం కూడా పడిగాపులు కాస్తున్నామని, ఈ పరిస్థితి మారాలని మాజీ సీఎం వ్యాఖ్యానించారు.

# నేషనల్ హైవేలపై మరణ మృదంగం!

-జనవరి జూలై మధ్య 26 వేల మంది దుర్మరణం
-పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడి



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

దేశంలోని జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాల్లో వేలాది మంది దుర్మరణం చెందుతున్నారు. ఈ ఏడాది జూలై 17 వరకు ఈ తరహా ప్రమాదాల్లో 26,770 మంది చనిపోయారని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల పార్లమెంట్‌లో ఎంపీ శశ్మిత్ పాత్రా అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. గత రెండేండ్లలో ఏటా 50 వేలకు పైగా మరణాలు జాతీయ రహదారులపై సంభవించాయి. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో ప్రమాదాలకు అవకాశమున్న బ్లాక్ స్పాట్‌లను గుర్తించి వాటిని సరిదిద్దడంపై కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ దృష్టి సారించింది. ఇప్పటివరకు 8,542 బ్లాక్ స్పాట్‌లకు స్వల్ప కాలిక మరమ్మతులు, 3,144 చోట్ల దీర్ఘ కాల మరమ్మతులు చేశారు.దీర్ఘ కాలిక రోడ్డు సవరణల్లో రోడ్డు జ్యామితి మెరుగుదల, కూడళ్ల పునః రూపకల్పన, క్యారేజ్ వే విస్తరణ, అండర్ పాస్, ఓవర్ పాస్‌ల నిర్మాణం ఉంటాయని మంత్రి తెలిపారు. ఇందుకు భూ సేకరణ, అటవీ అనుమతుల వంటివి అవసరం కావడంతో సహజంగానే పనుల పూర్తికి గణనీయైన సమయం పడుతుందని తెలిపారు. హైవేలపై ప్రమాదాల నివారణకు ఏఐ ఆధారిత అత్యాధునిక ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థలు(ఏటీఎమ్స్), వీడియో సంఘటన గుర్తింపు, అమలు వ్యవస్థలు(వైడ్స్) అమలు చేస్తున్నట్టు చెప్పారు.

# శ్వాస ద్వారా మధుమేహం నిర్ధారణ!

**కొత్త విధానాన్ని అభివృద్ధి చేసిన పెన్సిల్వేనియా స్టేట్ వర్సిటీ పరిశోధకులు**
**పరీక్ష ఖర్చు తక్కువ, సమయం ఆదా**

**వాషింగ్టన్ ప్రజా స్వేచ్ఛ**




మధుమేహాన్ని శ్వాస వదిలినంత సునాయాసంగా నిర్ధారించే రోజులు రాబోతున్నాయి. శ్వాసలోని ఎసిటోన్‌ను గుర్తించే సెన్సర్‌ను పరిశోధకులు అభివృద్ధి చేయడంతో ఇది సాధ్యం కాబోతున్నది. దీని ద్వారా మధుమేహం, ప్రీడయాబెటిస్‌ను వేగంగా, చౌకగా గుర్తించవచ్చు. పెన్సిల్వేనియా స్టేట్ యూనవర్సిటీ పరిశోధకులు ఈ సెన్సర్‌ను అభివృద్ధి చేశారు. 'కెమికల్ ఇంజినీరింగ్' జర్నల్‌లో ఈ పరిశోధన ఫలితాలను ప్రచురించారు. ప్రస్తుత పద్ధతుల్లో డయాబెటిస్, ప్రీడయాబెటిస్‌ను గుర్తించాలంటే డాక్టర్‌ను సంప్రదించవలసి ఉంటుంది, ల్యాబ్ వర్క్ జరగవలసి ఉంటుంది. వీటికి డబ్బు, సమయం అధికంగా అవసరమవుతాయి.రక్తం లేదా చెమటలోని గ్లూకోజ్‌ను ఉపయోగించి ఈ పరీక్షను చేస్తారు. కరిగే కొవ్వుకు ఉప ఉత్పత్తిగా ఎసిటోన్ ప్రతి ఒక్కరి శ్వాసలోనూ ఉంటుంది. అయితే, ఎసిటోన్ లెవెల్స్ 1.8 పార్ట్స్ పెర్ మిలియన్ కన్నా ఎక్కువగా ఉంటే, మధుమేహం ఉన్నట్లు నిర్ధారణ చేయవచ్చు. ఈ పరిశోధనకు నేతృత్వం వహించిన హువాన్యు 'లారీ' చెంగ్ మాట్లాడుతూ, చెమటలోని గ్లూకోజ్‌ను గుర్తించే సెన్సర్లు ఉన్నప్పటికీ, వ్యాయామం, రసాయనాలు లేదా వేడి గాలి, ఆవిరి స్నానానికి ఉపయోగించే గది అవసరమవుతాయన్నారు. ఈ పద్ధతి అన్నివేళలా ఆచరణ సాధ్యమైనది కాదన్నారు. తాము అభివృద్ధి చేసిన విధానంలో, ఓ వ్యక్తి శ్వాసను ఓ సంచిలోకి వదిలితే, ఆ సంచిలో తాము తయారు చేసిన సెన్సర్‌ను ఉంచాలని చెప్పారు.

# మైక్రోసాఫ్ట్‌కు పోటీగా మ్యాక్రోహార్డ్ ప్రారంభించిన మస్క్



**వాషింగ్టన్ ప్రజా స్వేచ్ఛ**

టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ కొత్త ఏఐ స్టార్టప్ కంపెనీ మ్యాక్రోహార్డ్‌ను ప్రారంభించారు. మైక్రోసాఫ్ట్‌కు పోటీగా ప్రారంభించిన ఈ కంపెనీకి మ్యాక్రోహార్డ్ అని పేరు పెట్టారు. మస్క్ శుక్రవారం ఇచ్చిన ఎక్స్ పోస్ట్‌లో, ఈ పేరు చిలిపిగా ఉండవచ్చు కానీ, ఈ ప్రాజెక్టు వాస్తవమైనదని చెప్పారు. సూత్రప్రాయంగా, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలు భౌతిక హార్డ్‌వేర్‌ను తయారు చేయవని, వాటిని కృత్రిమ మేధతో పూర్తిగా సిమ్యులేట్ చేయడం సాధ్యం కావాలని చెప్పారు.మీడియా కథనాల ప్రకారం, మస్క్‌కు చెందిన ఎక్స్‌ఏఐ ఈ నెల 1న మ్యాక్రోహార్డ్ పేటెంట్ కోసం దరఖాస్తును యునైటెడ్ స్టేట్స్ పేటెంట్ అండ్ ట్రేడ్‌మార్క్ ఆఫీస్‌కు సమర్పించింది. ఏఐ ఫోకస్డ్ సర్వీసులను ఈ కంపెనీ ద్వారా అందజేయనున్నట్లు తెలిపింది.

# డిప్యూటీ ఎన్ఎస్ఏగా అనీశ్ దయాళ్




**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

మాజీ సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ డైరెక్టర్ జనరల్ అనీశ్ దయాళ్ సింగ్ జాతీయ భద్రతా ఉప సలహాదారుగా (డిప్యూటీఎన్ఎస్ఏ) నియ మితులైనట్లు అధికార వర్గాలు తెలిపాయి. జమ్ము కశ్మీర్, నక్సల్, ఈశాన్య రాష్ట్రాల్లో తిరుగుబాట్లు సహా దేశ అంతర్గత వ్యవహారాలకు ఆయన ఇన్‌చార్జిగా ఉంటారు.మణిపూర్ క్యాడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ఆయన 30 ఏండ్లు ఇంటెలిజెన్స్ బ్యూరోలో పనిచేశారు. అనంతరం ఐటీబీపీ, సీఆర్‌పీఫ్‌లకు నాయకత్వం వహించారు. సీఆర్‌పీఎఫ్ చీఫ్‌గా ఆయన అనేక సంస్కరణలు తీసుకొచ్చారు.

# బాబోయ్ బెంగళూరు రోడ్లు!

**స్కూల్‌కు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నాం**
**కర్ణాటక డిప్యూటీ సీఎంకు విద్యార్థుల లేఖ**



**బెంగళూరు ప్రజా స్వేచ్ఛ**

'బాబోయ్ బెంగళూరు రోడ్లు.. వీటిపై ప్రయాణం చేయాలంటే సాహసం చేయాల్సిందే. అయితే మాకు కావాల్సింది రోజువారీ సాహసం కాదు. ప్రాథమిక మౌలిక సదుపాయాలు. గోతులు నిండిన ఈ రోడ్లు, తీవ్రంగా ఏర్పడుతున్న ట్రాఫిక్ జామ్‌లో మేము స్కూల్‌కు వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నాం. అధ్వానమైన రోడ్ల కారణంగా ఐదు కి.మీ దూరం రావడానికి గంటన్నర సమయం పడుతున్నది.ఇకనైనా మీరు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం' అంటూ కొంతమంది పాఠశాల విద్యార్థులు కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో డిప్యూటీ సీఎం, బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రి డీకే శివకుమార్‌కు లేఖలు రాశారు. సుమారు వంద మంది విద్యార్థులు తమ లేఖల ద్వారా ఈ అంశాన్ని డిప్యూటీ సీఎం దృష్టికి తెచ్చారు. మహాదేవపుర అసెంబ్లీ పరిధిలోని కార్మెల్‌హారం, గుంజూర్‌పాళ్య, చిక్కబెల్లందూ ప్రాంతాలకు చెందిన కొందరు విద్యార్థులు లేఖా ఉద్యమాన్ని చేపట్టారు.

# దేశంలో మహిళా వీసీలు 11 శాతమే

**మొత్తం 1,073 వర్సిటీల్లో వీరి సంఖ్య 120 మాత్రమే**



**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ.**

మహిళలు పెద్ద సంఖ్యలో పనిచేస్తున్న విద్యా రంగంలో అత్యున్నత స్థాయి పదవులు మాత్రం వారికి అందుబాటులో లేవు. దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో వర్సిటీ చాన్స్‌లర్ పదవుల్లో కేవలం 11 శాతం మంది మాత్రమే మహిళలు ఉన్నారని తాజా గణాంకాలు చెబుతున్నాయి. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) పరిధిలో 1,073 వర్సిటీలు ఉండగా, ఇందులో 120 వర్సిటీలకు మహిళా వీసీలు ఉన్నారని ఏఐయూ సెక్రెటరీ జనరల్ పంకజ్ మిట్టల్ చెప్పారు.మూడేండ్ల క్రితం దేశంలో మహిళా వీసీలు సంఖ్య 7 శాతమే ఉందన్న సంగతి గుర్తుచేశారు. వివిధ విభాగాల అధిపతులుగా, పరీక్షల కంట్రోలర్‌గా ఎక్కువగా మహిళలు ఉన్నారని, అగ్రస్థానాల్లో లింగ అసమానతలు కొనసాగుతున్నాయని ఆమె అన్నారు. ఎక్కువ మంది మహిళా వీసీలు ఉన్న రాష్ట్రంగా ఉత్తర ప్రదేశ్ (84 వర్సిటీల్లో 19మంది) మొదటిస్థానంలో, తమిళనాడు (11మంది), మహారాష్ట్ర (10మంది) రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయని గణాంకాలు చెబుతున్నాయి.

యెమెన్ రాజధానిపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

# విద్యుత్తు, గ్యాస్ కేంద్రం లక్ష్యంగా వైమానిక దాడులు

**సనా ప్రజా స్వేచ్ఛ**

యెమెన్ రాజధాని సనాలోని విద్యుత్తు కేంద్రాలు లక్ష్యంగా ఇజ్రాయెల్ ఆదివారం వైమానిక దాడి చేసింది. కొద్ది రోజుల క్రితం హౌతీ రెబల్స్ ఇజ్రాయెల్ వైపు ఒక క్షిపణి ప్రయోగించిన క్రమంలో దానికి ప్రతీకారంగా ఇరాన్ మద్దతు ఉన్న ఈ గ్రూప్‌పై ఇజ్రాయెల్ ప్రతీకార దాడి జరిపింది.సనాలోని విద్యుత్తు ప్లాంట్, గ్యాస్ స్టేషన్ సహా పలు ప్రాంతాలు లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసిందని హౌతీ మీడియా తెలిపింది. మిలిటరీ అకాడమీ, ప్రెసిడెంట్ ప్యాలస్ సహా పలు ప్రాంతాల్లో పెద్దయెత్తున పేలుడు శబ్దాలు విన్పించినట్టు స్థానిక పౌరులు తెలిపారు.

## తొలిసారి రుణం కోరేవాళ్లకు సిబిల్ స్కోర్ తప్పనిసరి కాదు!

(మొదటి తరువాయి)

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర సహాయ మంత్రి పంకజ్ చౌదరి సభలో ఈ మేరకు సమాధానమిచ్చారు. క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు ఒక వ్యక్తికి సంబంధించిన క్రెడిట్ రిపోర్టులను అందించడానికి రూ.100 వరకు వసూలు చేయవచ్చునని, ఇంతకు మించి వసూలు చేయటం ఆమోదనీయం కాదని పంకజ్ చౌదరీ సభకు తెలియజేశారు. రుణాల మంజూరులో కనీస సిబిల్ స్కోర్ అంటూ ఆర్బీఐ నిర్దేశించలేదని కేంద్రం తెలిపింది. కేవలం రుణ చరిత్ర లేదన్న సాకుతో మొదటిసారి బ్యాంకు రుణాన్ని కోరుతున్న దరఖాస్తులను తిరస్కరించరాదని రుణ సంస్థలకు తెలియజేశామని, ఆర్బీఐ ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీచేసినట్టు తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లపై న్యాయ సలహాకు కసరత్తు

(మొదటి తరువాయి)

వెల్లడించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మంత్రుల కమిటీ చైర్మెన్ మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన కమిటీ ప్రత్యేకంగా సమావేశమైంది. కమిటీలో సభ్యులుగా ఉన్న మంత్రులు ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు సాధ్యాసాధ్యాలపై చర్చించారు. రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయాంశాలపై కులగణన నిర్వహించిన సంగతి తెలిసిందే. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించాలంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అసెంబ్లీ ఎన్నికల్లో వాగ్దానం చేశారు. ఆ వాగ్దానాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఓబీసీ కులగణనను చేపట్టినట్టు మంత్రుల కమిటీ తెలిపింది. కులగణన పూర్తయిన తర్వాత అందులో వచ్చిన లెక్కల ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని నిర్ణయించింది. ఆ బిల్లును శాసనసభలో ప్రవేశ పెట్టి ఆమోదం తీసుకుంది. ఆ తర్వాత ఆ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపింది. ఆ బిల్లు గవర్నర్ నుంచి రాష్ట్రపతి వద్దకు వెళ్ళింది. ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద ఐదు నెలలుగా బిల్లు పెండింగ్‌లో ఉన్నది. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని తేల్చేందుకు మంత్రుల కమిటీని ప్రకటించిన విషయం తెలిసిందే.

## రాజ్యాంగం నిర్దేశించిన అధికారాల పరిధిని తుంగలో తొక్కడమే

(మొదటి తరువాయి)

న్యాయమూర్తి అధికారాలతో వ్యవహరిస్తున్నందున కోర్టు జోక్యం చేసుకోవడం బాధ్యత అని అన్నారు. మన రాజ్యాంగం కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థ, చట్టసభల అధికారాలను వేర్వేరుగా నిర్వచించిందని, అలాంటప్పుడు కార్యనిర్వాహక వర్గం స్వయంగా న్యాయమూర్తిగా ఉండటానికి అధికారం ఉంటే, అప్పుడు మనం అధికారాల విభజన అనే భావననే దెబ్బతీసినట్టవుతుందని గవాయ్ అన్నారు. కేవలం కొన్ని ఆరోపణలే ఉన్న, విచారణ జరగని కొందరి వ్యక్తుల ఇళ్లను కూల్చివేయడం న్యాయ వ్యవస్థకు ఆందోళన కలిగించిందన్నారు. 'చట్టబద్ధమైన ప్రక్రియను పాటించకుండా కొందరు ఇళ్లను కూల్చివేస్తున్నారు. ఆ ఇంటిలో కేవలం నిందితులు మాత్రమే ఉండరు. ఇంట్లో నివసించే కుటుంబ సభ్యులు కూడా ఉంటున్నారు. ఈ చర్యతో వారి తప్పు లేకుండానే బాధలు అనుభవించాల్సి వస్తున్నది. ఒక వ్యక్తిని దోషిగా నిర్ధారించినప్పటికీ అతనికి న్యాయపరమైన హక్కులు లభిస్తాయి. మన దేశంలో న్యాయపరమైన హక్కులు అత్యంత ముఖ్యమైనవి' అని గవాయ్ పేర్కొన్నారు. కాగా, యూపీలోని బుల్డోజర్ చర్యలను నిలిపివేస్తూ బీఆర్ గవాయ్, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం 2024 నవంబర్‌లో ఆదేశాలు జారీ చేసింది. అధికారులు న్యాయ నిర్ణేతలు కాకూడదు అంటూ పేర్కొం ది. కార్యనిర్వాహక విభాగం న్యాయమూర్తిగా వ్యవహరించ లేదని, న్యాయ వ్యవస్థను అధిగమించ లేదని నొక్కి చెప్పింది. చట్టపరమైన ప్రక్రియ నిందితుడి నేరాన్ని ముందస్తుగా నిర్ధారించకూడదని ఆ కేసులో స్పష్టం చేసింది.

**ముంబైలోని సంపన్నుడు.. గ్రామంలోని మేస్త్రి సమానమా?**

షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై తాను తీర్పును ఇవ్వడానికి గల కారణాలను గవాయ్ గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ తీర్పుపై తన సొంత సమాజానికి చెందిన వ్యక్తుల నుంచి తీవ్రంగా విమర్శలు వచ్చాయన్నారు. తన తీర్పును ప్రజల డిమాండ్లు, ప్రజల కోరికల ప్రకారం కాకుండా తాను అర్థం చేసుకున్న చట్టం, తన మనస్సాక్షి ప్రకారం రాయాలన్న విషయం ఎప్పుడూ నమ్ముతానని ఆయన అన్నారు.

## రష్యా అణు విద్యుత్తు కేంద్రంపై ఉక్రెయిన్ దాడి

(మొదటి తరువాయి)

ప్లాంట్లను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ డ్రోన్లు శనివారం రాత్రి దాడి చేశాయని తెలిపారు. ఈ దాడిలో న్యూక్లియర్ ప్లాంట్‌లో భారీగా మంటలంటుకున్నాయి. అయితే ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదని తెలిసింది. ఈ దాడి వల్ల ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం అయినా, రేడియో ధార్మికత స్థాయి సాధారణ స్థాయిలోనే ఉందని అధికారులు తెలిపారు.

## అమెరికా చదువులపై అనిశ్చితి!

(మొదటి తరువాయి)

ఈ వివరాలను వెల్లడించింది. 2023-24 విద్యా సంవత్సరంలో 3,32,000 మంది భారతీయ విద్యార్థులు అమెరికన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఎన్‌రోల్ అయ్యారు. ఆ ఏడాదిలో విదేశీ విద్యార్థుల్లో అత్యధికులు భారతీయులే. ఆ తర్వాతి స్థానంలో 2,77,000 మందితో చైనా విద్యార్థులు ఉన్నారు. ఆ సంవత్సరంలో రికార్డు స్థాయిలో 11 లక్షల మంది విదేశీ విద్యార్థులు అమెరికాకు వెళ్లారు. మొదటిసారి అమెరికాకు వెళ్లే విదేశీ విద్యార్థులు 30 శాతం మేరకు తగ్గుతారని ఆ దేశంలోని విద్యా సంస్థలు అంచనా వేశాయి. ఫలితంగా 2.6 బిలియన్ డాలర్ల మేరకు ట్యూషన్ రెవిన్యూ నష్టం వస్తుందని అంచనా వేశాయి. మరో అంచనా ప్రకారం, ఈ ఏడాదిలో 1,50,000 మంది విద్యార్థులు తగ్గుతారని, ఫలితంగా ఆగస్టు చివరి-సెప్టెంబరు ప్రారంభంలో సెమిస్టర్‌లో హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్టర్‌కు 7 బిలియన్ డాలర్ల నష్టం వస్తుందని, అమెరికాలోని వివిధ నగరాల్లో 60,000కుపైగా ఉద్యోగాలపై ప్రభావం పడుతుందని తెలుస్తున్నది.

**బిగ్ బ్యూటిఫుల్ కాదు, బిగ్ అగ్లీ చట్టం!**

ట్రంప్ సర్కారు తీసుకొచ్చిన బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్ వల్ల అనేక మార్పులు జరుగుతున్నాయి. విశ్వవిద్యాలయాలకు నిధుల కోత, ఉద్యోగులపై వేటు వంటి వాటితోపాటు భారతీయ విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడుతున్నది. తాజాగా అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ 6,000కుపైగా స్టూడెంట్ వీసాలను రద్దు చేసింది. వీసా స్క్రూటినీ కఠినతరం అయింది. వీటిలో సుమారు 4,000 వీసాల రద్దుకు కారణం క్రిమినల్ ఉల్లంఘనలని, ఉగ్రవాదానికి మద్దతిచ్చినందుకు 200-300 వరకు రద్దయ్యాయని తెలిపింది. మరోవైపు యూఎస్ ఇమిగ్రేషన్ అధికారులు వీసా దరఖాస్తుదారుల సామాజిక మాధ్యమాల ఖాతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అమెరికాకు వ్యతిరేకంగా కానీ, యాంటీసెమెటిక్ కంటెంట్ కానీ ఉన్నాయేమో చూస్తున్నారు. దీంతో దరఖాస్తుదారులు పెట్టే ప్రతి పోస్టు ముప్పు తెచ్చిపెట్టేది

# కమ్యూనిస్టు యోధునికి కన్నీటి వీడ్కోలు

(మొదటి తరువాయి)

మఖ్దూం భవన్‌కు తరలించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.బేబీ, పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ నేత కె.నారాయణ, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, ఎస్.వీరయ్య, టి.జ్యోతి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితరులు సురవరం భౌతికకాయానికి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో తమకు రాజకీయంగా, వ్యక్తిగతంగా ఉన్న బంధాన్ని, అనుబంధాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు మఖ్దూం భవన్ నుంచి ఎర్రదండు కవాతు ముందు భాగాన నిలవగా సురవరం అంతిమయాత్ర ప్రారంభమైంది. అక్కడి నుంచి సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రి వరకు రెడ్‌షర్టు వాలంటీర్లు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సీపీఐ నేతల సమక్షంలో సురవరం కుటుంబ సభ్యులు ఆయన భౌతికకాయాన్ని గాంధీ వైద్య కళాశాలకు అప్పగించారు.

**సురవరం సేవలు గుర్తుండేలా సర్కార్ నిర్ణయం : సీఎం రేవంత్ రెడ్డి**

సురవరం సుధాకర్‌రెడ్డి సేవలు చరిత్రలో నిలిచిపోయేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. సుధాకరరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఆదర్శంగా నిలిచిన వారిని తమ ప్రభుత్వం మరిచి పోదని స్పష్టం చేశారు. ఈ నేల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును హార్టికల్చర్ యూనివర్సిటీకి, జైపాల్ రెడ్డి పేరును పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి, సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టామని గుర్తు చేశారు. అలాగే సురవరం సుధాకర్ రెడ్డి పేరు శాశ్వతంగా నిలిచిపోయేలా మంత్రి వర్గంలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని సీఎం చెప్పారు. పేదలు, బహుజనుల కోసం పోరాడిన గొప్ప నేత సుధాకర్‌రెడ్డి అని కొనియాడారు. 'విద్యార్థి దశ నుంచి జాతీయ స్థాయి నేతగా ఎదిగారు. పాలమూరు జిల్లా బిడ్డ జాతీయ స్థాయి నేతగా ఎదగటం మనందరికీ గర్వకారణం. ఆ జిల్లాకు వన్నె తెచ్చిన గొప్పనేతల్లో ఆయన ఒకరు. అధికారం ఉన్నా లేకున్నా తన సిద్ధాంతాలను ఎప్పుడూ వీడలేదు. జీవితాంతం రాజీపడని నిరాడంబర జీవితాన్ని గడిపారు. సురవరం కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. వారి సేవలకు గుర్తుగా అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది మా పీఏసీ సమావేశంలో కూడా సురవరం సేవలను స్మరించుకున్నాం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేఖ ద్వారా తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. సురవరం మరణం తెలంగాణకు తీరని లోటు' అని సీఎం పేర్కొన్నారు.

**దేశానికి తీరని లోటు : ఏపీ సీఎం చంద్రబాబు**

సురవరం మరణం దేశానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సుధాకర్‌రెడ్డి దేశ రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఢిల్లీలో వివిధ ప్రభుత్వాలు ఏర్పాటు చేసినప్పుడు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేసిన ఉద్యమంలో ఆయనతో కలిసి నడిచానని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం సీపీఐకి ఎంత నష్టమో.. సమాజానికి కూడా అంతే నష్టమన్నారు. ఆయన పేదల కోసం చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయని కొనియాడారు. గతంలో సుధాకర్‌రెడ్డితో కలిసి పోరాటాలు చేశానని అన్నారు. 'నేనంటే ఆయనకు ప్రత్యేక అభిమానం ఉండేది. ఆయన్ను జీవితంలో ఎప్పుడూ మరచిపోలేను. వ్యక్తిగతంగా నేను చేసే పనులను ఆయన ప్రోత్సహించేవారు' అని సురవరంతో ఉన్న అనుబంధాన్ని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# లైఫ్ సైన్సెస్ - మెడికల్ హబ్‌గా తెలంగాణ

(మొదటి తరువాయి)

తెలంగాణ రైజింగ్-2047లో భాగంగా 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ కు కేంద్రంగా ఉందన్నారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సాధించడంలో వైద్య పరికరాలు, మెడ్‌టెక్ కీలకమైనవని తెలిపారు. ఫార్మా, బయోటెక్, లైఫ్ సైన్సెస్ , మెడ్‌టెక్ వంటివి హైదరాబాద్ లో అత్యంత కీలకమైనన్నారు. తయారీ రంగం నుంచి ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను మారుస్తున్నామని చెప్పారు. సుల్తాన్‌పూర్‌లో 302 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద మెడికల్ డివైసెస్ పార్క్‌ను ఏర్పాటు చేశామనీ, అందులో పరిశోధన, పరీక్ష, తయారీ కోసం ఉత్తమ మౌలిక సదుపాయాలను అందిస్తున్నామని వివరించారు. అక్కడ 60కి పైగా దేశీయ, అంతర్జాయతీయ కంపెనీలు పనిచేస్తున్నాయని తెలిపారు. డయాగస్టిక్ పరికరాలు, ఇమేజింగ్ టెక్నాలజీలు, ఇంప్లాంట్లు, శస్త్రచికిత్స పరికరాలు, డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్‌లో పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. స్థానిక స్టార్టప్‌లు, ఎమ్ఎస్ఎమ్ఈలు గ్లోబల్ కంపెనీలతో పాటు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరిశోధనలు నిర్వహిస్తున్న డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, ఏఐజీ ఆస్పత్రి బృందాన్ని అభినందించారు. డేటా గోప్యతను పాటిస్తూనే ఇక్కడ ప్రజల వైద్యసహాయం కోసం అవసరమైన డేటాను అందజేస్తామని ప్రకటించారు. స్కిల్ యూనివర్సిటీ, కార్పొరేషన్లు, విద్యా సంస్థలు, రీసెర్చ్ సెంటర్లతో అనుసంధానం చేస్తామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయనీ, పన్నులు, యుద్ధాలు,వాణిజ్యపరమైన అడ్డంకులు వంటివి ఎదురవుతున్నాయని తెలిపారు.

# వచ్చేది బై ఎలక్షన్ కాదు.. కాంగ్రెస్‌కు బైబై ఎలక్షన్

(మొదటి తరువాయి)

నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకున్నారని కేటీఆర్ ప్రశంసించారుకేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేండ్లలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కేటీఆర్ వివరించారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారని గుర్తుచేశారు. కేసీఆర్ సీఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్రంగా ఉన్న విద్యుత్తు సమస్యను పూర్తిగా పరిషరించారని చెప్పారు. హైదరాబాద్‌ను కులం, మతం, ప్రాంతం పేరుతో రాజకీయాలు చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయితీ లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపించామని వివరించారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్‌ను కేసీఆర్ మార్చారని, అందుకే 2023 ఎన్నికల్లో ఒక ఎమ్మెల్యే సీటు కూడా కాంగ్రెస్‌కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లేశారని చెప్పారు.

**20 నెలల్లో రేవంత్ చేసిందేమిటి?**

బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో నాయకులు ఎన్నడూ రియల్‌ఎస్టేట్‌లో వేలు పెట్టలేదని, కబ్జాలు, గూండాగిరి చేయలేదని కేటీఆర్ స్పష్టంచేశారు. కానీ, 20 నెలల్లోనే హైడ్రా పేరుతో కాంగ్రెస్ నాయకులు అరాచకం సృష్టించారని దుయ్యబట్టారు. కోర్టు ఆర్డర్ ఉన్నా పట్టించుకోకుండా పేదల ఇండ్లు కూల్చివేశారని ఆవేదన వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో రెండు లక్షల 85 వేల కోట్ల అప్పు చేస్తే, రేవంత్‌రెడ్డి 20 నెలల్లోనే రూ.రెండు లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు. కేసీఆర్ ఆ అప్పుతో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అత్యాధునిక దవాఖానలు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు కట్టారని, కానీ రేవంత్ ఒక కొత్త బ్రిడ్జి కానీ, మోరీ కానీ కట్టిండా? అని ప్రశ్నించారు. కేసీఆర్ 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.70 వేల కోట్లు వేస్తే, రూ.రెండు లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ ఏం చేశారని నిలదీశారు. రూ.200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ ప్రభుత్వం రూ.2 వేలు చేస్తే, రేవంత్ ఏం చేశారని ప్రశ్నించారు.

# బీసీ బిల్లు ఆమోదించండి

(మొదటి తరువాయి)


ఆ బిల్లు విషయం చూస్తానని స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో అమిత్ షా అన్నట్టు సమాచారం

**దేశ ప్రజల సమస్యల పరిష్కారానికి నిష్పాక్షిక వేదిక కావాలి : అఖిల భారత స్పీకర్ల సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా**

దేశ ప్రజల సమస్యలను లేవనెత్తడానికి సభ నిష్పాక్షికమైన వేదిక కావాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. దేశాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా నడపడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. కేంద్ర శాసనసభ మొదటి స్పీకర్‌గా విఠల్‌భాయి పటేల్ ఎన్నికై శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఢిల్లీ అసెంబ్లీలో రెండు రోజుల పాటు నిర్వహించే అఖిల భారత స్పీకర్ల సమావేశాన్ని ఆదివారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ దేశ స్వేచ్ఛ ఎంత ముఖ్యమో, స్వాతంత్ర్యం తరువాత దేశాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా నడపడం కూడా అంతే ముఖ్యమని నొక్కి చెప్పారు. భారతీయ ఆలోచనల ఆధారంగా దేశాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా నడపడానికి పునాది వేసే పని విఠల్‌భాయి పటేల్ చేశారని ఆయన అన్నారు. సభ గౌరవాన్ని, స్పీకర్ పదవి గౌరవాన్ని పెంపొందించడానికి కృషి చేయవలసిన అవసరాన్ని నొక్కిచెప్పారు. దేశ ప్రజల సమస్యలను లేవనెత్తడానికి సభ నిష్పాక్షికమైన వేదికను అందించాలని ఆయన అన్నారు. నిబంధనల ప్రకారం సభ సక్రమంగా జరిగేలా చూసుకోవడం ప్రతి సభ్యుని బాధ్యతని పేర్కొన్నారు. సభల్లో ప్రభుత్వం, ప్రతిపక్షాలు నిష్పాక్షిక వాదన చేయాలని అన్నారు. 'స్వర్ణ చరిత్రను సృష్టించిన, స్వర్ణ భవిష్యత్తు కోసం పనిచేస్తున్న మొత్తం శాసన వ్యవస్థ ఈ చారిత్రాత్మక సభలో ఉంది' అని అమిత్ షా అన్నారు. దేశ సుదీర్ఘ చరిత్రలో అసెంబ్లీలు తమ గౌరవాన్ని కోల్పోయినప్పుడల్లా, మనం భయంకరమైన పరిణామాలను ఎదుర్కోవలసి వచ్చిందని పేర్కొన్నారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ ఈ స్పీకర్ల సమావేశం ఉత్తమ పద్ధతులను నేర్చుకోవడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పార్లమెంటు, అసెంబ్లీలు కేంద్ర బిందువులని, రెండూ సరిగ్గా పనిచేయకపోతే, ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు తలెత్తుతాయని ఆయన అన్నారు. పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు సజావుగా పనిచేయడం చాలా ముఖ్యమైనదని నొక్కి చెప్పారు. వ్యతిరేకత, అడ్డంకి మధ్య వ్యత్యాసం ఉందని, ప్రతిపక్షం సభ్యుల హక్కు అని, కానీ వారు పనితీరును అంతరాయం కలిగించలేరని అన్నారు. ఎఐ ఆధారిత సాధనాలు వంటి డిజిటల్ ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి సారించి, చట్టాల నిర్మాణంలో పారదర్శకత, సామర్థ్యం బలోపేతం చేయడం ఈ సమావేశం లక్ష్యమని అన్నారు. శాసనసభల పనితీరు కోసం కొత్త విధానాలను అన్వేషించడానికి ఒక అర్థవంతమైన వేదికను అందిస్తాయని భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాశ్, అసెంబ్లీ సెక్రెటరీ నర్సింహా చార్యులు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, ఢిల్లీ ప్రభుత్వ మంత్రులు, ఇతర ప్రముఖులు కూడా హాజరయ్యారు. అంతకుముందు విఠల్‌భాయి పటేల్, పార్లమెంటరీ సంస్థల పరిణామానికి సంబంధించిన అరుదైన ఆర్కైవల్ రికార్డులు, ఛాయాచిత్రాలు, పత్రాలను ప్రదర్శించే ప్రత్యేక ప్రదర్శనను హౌంమంత్రి అమిత్ షా ప్రారంభించారు.

## సంపాదకీయం

# కస్టడీ తీర్పు!



ఎన్నికల ద్వారా ఏర్పడిన ప్రభుత్వాల స్థిరత్వాన్ని కాపాడడం దేశ ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకం. కానీ కేంద్రం ప్రవేశపెట్టిన ”30 రోజుల కస్టడీలో ఉంటే పదవీచ్యుతి” బిల్లు ఆ బాధ్యతను విస్మరించి, సూటిగా ప్రజా స్వామ్యంపైనే దాడి చేస్తున్నది. పార్లమెంటు సమావేశాల చివరిరోజు సభలో పెట్టిన ఈ రాజ్యాంగ (130వ) సవరణ బిల్లులోని ప్రధాన నిబంధన ప్రకారం.. ఒక ప్రజాప్రతినిధి (ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి, ముఖ్యమంత్రి, ప్రధానమంత్రితో సహా) 30రోజుల పాటు కస్టడీలో ఉంటే, అతని పదవి తక్షణమే రద్దవుతుంది. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్య విధానానికీ గొడ్డలిపెట్టు.అందుకే ఈబిల్లుపై ప్రతిపక్షాలు పార్లమెంటు లోపాలా వెలుపలా నిరసన వ్యక్తం చేస్తుండగా.. మన ప్రధానమంత్రి గారేమో 'యాభైగంటల కస్టడీతో ఉద్యోగాలే ఊడిపోతుంటే ప్రజాప్రతినిధులకు మాత్రం మినహాయింపెందుకు' అని ప్రవచిస్తున్నారు! నిజమే.. పైకి ఇది ప్రధాని చెపుతున్నట్టుగా అవినీతి లేదా నేరాలపై కఠిన చర్యగానే కనిపిస్తుంది. లోతుగా పరిశీలిస్తేగానీ ఈ బిల్లులో దాగి ఉన్న రాజకీయ ఉద్దేశ్యమేమిటో బోధపడదు. ప్రతిపక్ష ప్రభుత్వాలను కూలదోయడం, ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులను బలహీనపరచడమే లక్ష్యంగా తెచ్చిన బిల్లు అని అనిపించకమానదు. ఎంత న్యాయ విరుద్ధమైనదో కూడా తేటపడుతుంది. మన భారతీయ న్యాయసూత్రాల ప్రకారం.. నేరం నిరూపితమయ్యేవరకు ప్రతి నిందితుడూ నిర్దోషే. కానీ ఈ బిల్లు ఆ మూలసూత్రాన్ని తునాతునకలు చేస్తుంది. కోర్టుతీర్పు వెలువడకముందే, దోషిగా తేలకముందే, కేవలం 30 రోజుల రిమాండ్ ఆధారంగా ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధిని పదవి నుండి తొలగిం చడం ఎలా న్యాయమవుతుంది? ప్రస్తుత నియమాల ప్రకారం నేర నిరూపణ జరిగి, శిక్ష ఖరారయ్యాకే అనర్హులవుతారు. ఇందుకు భిన్నంగా రూపుదిద్దుకున్న ఈ బిల్లు న్యాయవ్యవస్థపైనా, ప్రజాస్వామ్య విలువలపైనా ప్రత్యక్షదాడి అంటూ ప్రతిపక్షాలు విమర్శించడం సత్యదూరం కాదు. ఇప్పటికే కేంద్రం వివిధ ఏజెన్సీల (ఇడీ, సీబీఐ, ఐటీ)ను లోబరుచుకుని, వాటి స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసి, తన జేబుసంస్థలుగా మార్చుకుని ప్రతిపక్ష నేతలపై, వారి రాష్ట్ర ప్రభుత్వాలపై ఎలా వినియోగిస్తున్నదో మనం చూస్తూనే ఉన్నాం. ఈ పరిస్థితుల్లో ఏదైనా ప్రతిపక్ష నేతపై కేసులు పెట్టడం, విచారణ పేరుతో అరెస్టు చేయడం, ముప్పై రోజులు కస్టడీలో ఉంచడం ప్రభుత్వ యంత్రాంగానికి పెద్ద కష్టమేమీ కాదు. ఇప్పుడు ఆ రాజకీయ క్రీడలకు ఈ బిల్లు ఒక కొత్త చట్టపరమైన ఆయుధం అవుతుంది. విచారణ పేరుతో వారిని అరెస్టు చేసి, 30 రోజులు కస్టడీలో ఉంచితే చాలు..వారి సభ్యత్వం రద్దు చేయవచ్చు. దీంతో అసెంబ్లీలు, పార్లమెంటులో సంఖ్యాబలాలను తారుమారు చేయ వచ్చు. ముఖ్యంగా ఎన్నికల అనంతరం ఏర్పడిన ప్రతిపక్ష ప్రభుత్వాలను అస్థిరం చేయవచ్చు. ఇలా ఈబిల్లు దుర్వినియోగానికే అవకాశాలు ఎక్కువ. ఇలాంటి చట్టం వల్ల రెండు తీవ్రమైన పరిస్థితులు ఏర్పడతాయి. మొదటిది, ప్రతిపక్ష నేతలపై ఉద్దేశపూర్వక కేసులు మరింత పెరుగుతాయి. విచారణ పేరుతో వారిని పదవీచ్యుతులను చేసి, అసెంబ్లీలు, పార్లమెంటులో ప్రతి పక్షాన్ని బలహీనపరిచే చర్యలు ఉధృతమవుతాయి. రెండు, ప్రజల ఓటుకు విలువ లేకుండా పోతుంది. ప్రజలు ఎన్ను కున్న ప్రతినిధులు ప్రజల ప్రమేయం లేకుండానే కేవలం 30 రోజుల కస్టడీ పేరుతో తొలగించబడతారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు అన్యాయంగా కూలిపోతాయి. ఇంకా స్పష్టంగా చెప్పుకోవాలంటే.. కేంద్రంలో అధి కారంలో ఉన్న పార్టీ రాష్ట్రాల్లో ప్రతిపక్షపార్టీల ప్రభుత్వాలపై ఈ చట్టాన్ని ఒక అస్త్రంగా ఉపయోగించే అవకాశముంది. ప్రజాస్వామ్యానికి ఇంతకు మించిన అవమానమేముంటుంది. నిజంగా కేంద్రం లక్ష్యం అవినీతి నియంత్రణే అయితే, విచారణ వేగవంతం చేయడం, న్యాయవ్యవస్థకు స్వతంత్రత ఇవ్వడం, లోక్‌పాల్-లోకాయుక్తా వ్యవస్థలను బలోపేతం చేయడం, పారదర్శక న్యాయపద్ధతులను అమలు చేయడం వంటి మార్గాలు ఉన్నాయి. కానీ ఇవన్నీ పక్కన పెట్టి, కేవలం 30 రోజుల కస్టడీతో పదవీచ్యుతు లను చేయడం వెనుక రాజకీయ ఉద్దేశ్యం తప్ప మరొకటి కనిపించదు. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికల ద్వారా ఏర్పడిన ప్రభుత్వాల స్థిరత్వం. దానిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. ఈబిల్లు ఆ మూలాధారాన్నే పెకలిస్తుంది. ప్రజల ఓటుతో ఏర్పడిన ప్రభుత్వాలను, ప్రతినిధులను ఏజెన్సీల సహాయంతో తొలగించగలిగితే, ఇక ఆ ప్రజాస్వామ్యానికి అర్థమేమిటి? అందువల్ల ఈబిల్లును ప్రతి ప్రజాస్వామ్యవాది, న్యాయవాది, సమస్త పౌరసమాజం గట్టిగా ప్రతి ఘటిం చాలి. ఎన్నికైన ప్రతినిధులను తొలగించేది కేవలం ప్రజల తీర్పేగాని, ఏలినవారు ఏజెన్సీల ద్వారా ఆడే రాజకీయ క్రీడలు కాదని చాటిచెప్పాలి. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే, ఈ బిల్లును తిప్పికొట్టడమే మార్గం.

# జేపీసీలో చేరం

**మా పార్టీల నుంచి సభ్యుల్ని నామినేట్ చేయం**
**వివాదస్పద బిల్లులపై విపక్షాల స్పష్టీకరణ**
**ప్రతిపక్ష నేతలను వేధించడం,**
**ప్రాంతీయ పార్టీలపై ఒత్తిడి కోసమే బిల్లులు**
**తమ వైఖరిని వెల్లడించిన ఎస్పీ, ఆప్, టీఎంసీ**




న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ
ప్రతిపక్ష పార్టీలే లక్ష్యంగా తీసుకొచ్చిన మూడు వివాదస్పద బిల్లులపై వేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)లో చేరేందుకు ప్రతిపక్ష పార్టీలు నిరాకరించాయి. ఇప్పటికే సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ), ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), తృణమూల్ కాంగ్రెస్ పార్టీ (టీఎంసీ)లు తాము జేపీసీలో చేరబోమని ప్రకటించాయి. తమ పార్టీల తరఫున జేపీసీకి సభ్యుల్ని నామినేట్ చేయబోమని స్పష్టం చేశాయి. తీవ్రమైన నేరపూరిత కేసుల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులను వారి పదవులను తొలగించేందుకు తీసుకొచ్చిన మూడు వివాదాస్పద బిల్లులను పరిశీలించడానికి లోక్‌సభ స్పీకర్ జేపీసీని వేయనున్నారు. అయితే ఈ బిల్లులను లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రవేశపెట్టినప్పుడు ప్రతిపక్షపార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దీంతో ఈ బిల్లులను పరిశీలించడానికి జేపీసీ వేసేందుకు ప్రభుత్వం సిద్ధపడింది. ఈ ప్రతిపాదిత బిల్లుల ఉద్దేశ్యం ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాల కూల్చివేత అని విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.

**'జేపీసీకి సభ్యులను నామినేట్ చేయం'**

ఈ నేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ వేసే జేపీసీలో తాము చేరబోమని ప్రతిపక్ష పార్టీలు ఒక దాని తర్వాత ఒకటి ప్రకటిస్తున్నాయి. రాజ్యాంగ 130వ సవరణ బిల్లును పరిశీలించడానికి జేపీసీకి ఏ సభ్యుడినీ నామినేట్ చేయబోమని టీఎంసీ ప్రకటించింది. ఈ కమిటీ ఒక ప్రహసనమేనని వివరించింది. టీఎంసీ రాజ్యసభ పక్షనేత డెరెక్ ఓబ్రెయిన్ మాట్లాడుతూ జేపీసీ విలువలేనిదని అన్నారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుకు మోడీ సంకీర్ణం చేస్తున్న సాహసయాత్రను మరిన్ని పార్టీలు విమర్శిస్తున్నాయన్నారు. ఆప్ రాజ్యసభ పక్షనేత సంజరు సింగ్ మాట్లాడుతూ జేపీసీకి సభ్యులను నామినేట్ చేయకూడదని తమ పార్టీ నిర్ణయించిందని తెలిపారు. అవినీతి పరుడు అవినీతికి వ్యతిరేకంగా బిల్లును ఎలా తీసుకురాగలడని ప్రశ్నించారు. నకిలీ కేసుల్లో ప్రతిపక్ష నేతలను జైలులో పెట్టడం, ప్రభుత్వాలను కూల్చడమే ఈ బిల్లు లక్ష్యమని విమర్శించారు. జేపీసీకి ఏ సభ్యుడినీ నామినేట్ చేసే అవకాశం లేదని సమాజ్‌వాదీ పార్టీ తెలిపింది.

## బీహార్ ఓటర్ల జాబితాలో ఇద్దరు పాకిస్తానీ మహిళలు..!




న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ
బీహార్ ఓటర్ల జాబితా లో అవకతవకలు జరిగాయంటూ విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్న తరుణంలో వారి విమర్శలకు మరింత ఊతం ఇచ్చే ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. బీహార్‌లో ఇద్దరు పాకిస్థానీ మహిళల కు ఓటరు కార్డులు జారీ అయినట్టు తాజాగా బయటపడింది. ఇమ్రానా ఖానమ్ అలియాస్ ఇమ్రానా ఖాటూన్, ఫిర్దోషియా ఖానమ్ అనే ఇద్దరు పాక్ మహిళలకు ఇటీవల ఓటర్ కార్డులు జారీ అయ్యాయి.కాగా దీనిపై కేంద్ర హోం శాఖ చర్యలకు దిగింది. ఆ ఇద్దరు మహిళల పేర్లను వెంటనే ఓటర్ లిస్టు నుంచి తొలగించాలని సంబంధిత యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై జిల్లా మెజిస్ట్రేట్ వెంటనే తక్షణ ఆదేశాలు ఇవ్వడంతో ఓటర్ల జాబితా నుంచి ఇద్దరు పాకిస్థానీ మహిళల పేర్లు తొలగించే ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటికే ఎన్నికల సంఘంపై, బీజేపీ సర్కారుపై విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలకు ఇది మరో అస్త్రం అయ్యింది.

## చిరాగ్ పెళ్లి చేసుకోవాలని తేజస్వి యాదవ్ సలహా..

**తనకూ వర్తిస్తుందన్న రాహుల్**

పాట్నా ప్రజా స్వేచ్ఛ



బీహార్‌కు చెందిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) నేత తేజస్వి యాదవ్ , కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నవ్వులు పూయించారు. మీడియా సమావేశంలో రాజకీయాలపై చర్చను పెళ్లిపైకి మళ్లించారు. లోక్ జనశక్తి పార్టీ (ఎల్జేపీ) నేత, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ గురించి అడిగిన ప్రశ్నకు తేజస్వి యాదవ్ స్పందించారు. 'చిరాగ్ పాశ్వాన్ విషయం ఇవాళ్టిది కాదు. ప్రజలు కూడా ఆయన గురించి అడగడం లేదు. కానీ చిరాగ్ పాశ్వాన్ నాకు అన్నయ్య వంటి వారు. ఆయన వీలైనంత త్వరగా వివాహం చేసుకోవాలని నేను ఖచ్చితంగా సలహా ఇస్తా' అని అన్నారు .కాగా, తేజస్వి యాదవ్ పక్కన కూర్చున్న రాహుల్ గాంధీ దీనిపై స్పందించారు. ఈ సలహా తనకు కూడా వర్తిస్తుందని నవ్వుతూ అన్నారు. తాను పెళ్లి చేసుకోవాలని లాలూ ప్రసాద్ యాదవ్ చాలా కాలంగా చెబుతున్నారని గుర్తు చేశారు. తన పెళ్లి విషయంపై కూడా చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. మరోవైపు బీహార్‌లోని పూర్నియా జిల్లాలో రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ కలిసి 'ఓటరు అధికార్ యాత్ర'ను కొనసాగించారు. ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లో అవకతవకలు జరిగాయని విమర్శించారు. అయితే ఓట్ల చోరీకి సర్‌ను వినియోగించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. లక్షలాది మంది ఓటర్ల పేర్లు తొలగించారని మండిపడ్డారు. 'ఎన్నికల కమిషన్, ఎన్నికల కమిషనర్, బీజేపీ మధ్య భాగస్వామ్యం ఉన్నది. అందుకే ఓట్ల తొలగింపుపై బీజేపీ ఒక్కసారి కూడా ఫిర్యాదు చేయలేదు' అని రాహుల్ గాంధీ అన్నారు

## బీజేపీ-అవినీతి.. లైలా-మజ్నూ లాంటివి

**పీఎం, సీఎం ఉద్వాసన బిల్లుపై ఏర్పాటైన జేపీసీలో చేరబోమన్న ఆప్**



న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ
తీవ్రమైన నేరారోపణలతో 30 రోజులకు మించి కస్టడీలో ఉన్న పీఎం, సీఎం, మంత్రులను పదవిలోంచి తొలగించేందుకు రాజ్యాంగ సవరణ చేస్తూ పార్లమెంట్ ముందుకు తెచ్చిన బిల్లును అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన జేపీసీలో చేరడానికి ఆమ్ ఆద్మీ పార్టీ కూడా తిరస్కరించింది. ఈ సంయుక్త పార్లమెంటరీ కమిటీలో తాము భాగస్వాములం కాదల్చుకోలేదని ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఇటీవల కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మూడు బిల్లులు రాజ్యాంగ విరుద్ధమని ఆప్ రాజ్యసభ ఫ్లోర్ లీడర్ సంజయ్ సింగ్ పేర్కొన్నారు.బీజేపీ, అవినీతి మధ్య సంబంధం లైలా-మజ్నూ, రోమియో-జూలియట్ లాంటిదని అన్నారు. విపక్షాలు అధికారంలో ఉన్న సీఎంలు, మంత్రులను జైలుకు పంపి ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడానికే కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టిందని విమర్శించారు. ఇది అవినీతిని అంతం చేయడానికి పెట్టిన బిల్లు కాదని, ఎందుకంటే బీజేపీ అవినీతిని, అవినీతిపరులను ప్రేమిస్తుందని ఆయన ఆరోపించారు. అవినీతిని పారదోలడానికే బీజేపీ ఈ బిల్లును ప్రవేశపెట్టిందన్న భ్రమ ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు.

## ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ పరీక్ష విజయవంతం



న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ
ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ (ఐఏడీడబ్ల్యూఎస్) తొలి పరీక్ష విజయవంతమైంది. దీంతో భారత దేశ గగనతల రక్షణ సామర్థ్యం మరింత బలోపేతమైంది. రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) ఈ నెల 23 మధ్యాహ్నం 12.30 గంటలకు ఒడిశా తీరంలో ఈ పరీక్షలను నిర్వహించింది. ఐఏడీడబ్ల్యూఎస్ అంటే బహుళ అంచెల రక్షణ వ్యవస్థ.మన దేశంపైకి వచ్చే ఆయుధాలను అడ్డుకుని, ధ్వంసం చేయడానికి రకరకాల ఇంటర్‌సెప్టర్లు దీనిలో ఉంటాయి. క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్, అడ్వాన్స్‌డ్ వెరీ షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ మిసైల్స్, హై పవర్ లేజర్ బేస్డ్ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్ దీనిలో ఉంటాయి. వీటన్నిటినీ మన దేశంలోనే తయారు చేశారు.

## ట్రంప్‌ను భారత్ సీరియస్‌గా తీసుకోవాలి


**రిపబ్లికన్ నాయకురాలు నిక్కీ హేలీ కీలక వ్యాఖ్యలు**



వాషింగ్టన్, ప్రజా స్వేచ్ఛ
రష్యా చమురు కొనుగోలు చేస్తున్నదంటూ భారత్ దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 50శాతం వరకు టారిఫ్‌లు విధించటం ఇరు దేశాల సంబంధాలపై ప్రభావం చూపుతున్నది. దీనిపై రిపబ్లికన్ నాయకురాలు నిక్కీ హేలీ తాజాగా 'ఎక్స్'లో కీలక వ్యాఖ్యలు చేశారు. అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యల్ని భారత్ సీరియస్‌గా తీసుకోవాలని ఆమె 'న్యూస్‌వీక్'లో అభిప్రాయపడ్డారు.'పరిష్కారం కోసం న్యూఢిల్లీలోని నాయకత్వం వీలైనంత తొందరగా వైట్‌హౌజ్‌తో చర్చలు జరపాలి' అని అన్నారు. చైనా, భారత్ ఒకటి కాద ని, భారత్ ప్రజాస్వామ్యభాగస్వా మి.. అంటూ ఆ వ్యాసంలోని ఆమె వ్యాఖ్యలపై సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదురయ్యాయి. ఇప్పు డు ఇదే వ్యాసంలోని మరికొంత భాగాన్ని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# లైఫ్ సైన్సెస్-మెడికల్ హబ్‌గా తెలంగాణ




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**-తయారీ రంగం ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం**
**-ప్రకృతి ఉత్తమ గురువు..నేర్చుకోవాలిగానీ తప్పుచేయొద్దు : బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్-2025 సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్ ,ప్రజా స్వేచ్ఛ
లైఫ్ సైన్సెస్, మెడికల్ హబ్‌గా తెలంగాణ నిలిచిందనీ, ఇప్పుడు తయారీ రంగం ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో జరిగిన బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్(ఆసియా-పసిఫిక్)-2025లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ బయోడిజైన్ ఉపయోగించి వైద్య ఉత్పత్తుల ఆవిష్కరణల సదస్సులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. మనం రూపొందించే దేనిలోనైనా ప్రయోజనం, పనితీరు, రూపం ప్రాథమిక అంశాలుగా ఉంటాయనీ, దేవుడు గొప్ప డిజైనర్..ప్రకృతి ఉత్తమ గురువు అని చెప్పారు. ప్రకృతి నుంచి నేర్చుకోవాలిగానీ తప్పులు చేయొద్దని సూచించారు. కృత్రిమ మెదడును సృష్టించడానికి సహజ మెదడును ఉపయోగించిన విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ రైజింగ్-2047లో భాగంగా 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ కు కేంద్రంగా ఉందన్నారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సాధించడంలో వైద్య పరికరాలు, మెడ్‌టెక్ కీలకమైనవని తెలిపారు. ఫార్మా, బయోటెక్, లైఫ్ సైన్సెస్ , మెడ్‌టెక్ వంటివి హైదరాబాద్ లో అత్యంత కీలకమైనన్నారు. తయారీ రంగం నుంచి ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను మారుస్తున్నామని చెప్పారు. సుల్తాన్‌పూర్‌లో 302 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద మెడికల్ డివైసెస్ పార్క్‌ను ఏర్పాటు చేశామనీ, అందులో పరిశోధన, పరీక్ష, తయారీ కోసం ఉత్తమ మౌలిక సదుపాయాలను అందిస్తున్నామని వివరించారు. అక్కడ 60కి పైగా దేశీయ, అంతర్జాయతీయ కంపెనీలు పనిచేస్తున్నాయని తెలిపారు. డయాగస్టిక్ పరికరాలు, ఇమేజింగ్ టెక్నాలజీలు, ఇంప్లాంట్లు, శస్త్రచికిత్స పరికరాలు, డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్‌లో పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. స్థానిక స్టార్టప్‌లు, ఎమ్ఎస్ఎమ్ఈలు గ్లోబల్ కంపెనీలతో పాటు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరిశోధనలు నిర్వహిస్తున్న డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, ఏఐజీ ఆస్పత్రి బృందాన్ని అభినందించారు. డేటా గోప్యతను పాటిస్తూనే ఇక్కడ ప్రజల వైద్యసహాయం కోసం అవసరమైన డేటాను అందజేస్తామని ప్రకటించారు. స్కిల్ యూనివర్సిటీ, కార్పొరేషన్లు, విద్యా సంస్థలు, రీసెర్చ్ సెంటర్లతో అనుసంధానం చేస్తామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయనీ, పన్నులు, యుద్ధాలు, వాణిజ్యపరమైన అడ్డంకులు వంటివి ఎదురవుతున్నాయని తెలిపారు.

## సురవరం సుధాకర్ రెడ్డి కి ఘన నివాళి

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**



వనపర్తి జిల్లా ,ప్రజా స్వేచ్ఛ
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం సురవరం సుధాకర్ రెడ్డి భౌతికఖాయం వద్ద నివాళులు అర్పించారు హైదరాబాద్ హిమయత్ నగర్ లో మఖ్దుమ్ భవన్ లో సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయం వద్ద వారు పుష్పాంజలి ఘటించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు
నిబద్ధతతో పనిచేసే నాయకులు కొందరే ఉంటారని అలాంటి నిబద్ధతగల నాయకులలో ఒకడైన సురవరం సుధాకర్ రెడ్డి పేరు చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు

## లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కోటి 320 డి ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఘనంగా మ్యూజికల్ నైట్




అమీర్పేట్ ,ప్రజా స్వేచ్ఛ
లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కోటి 320 డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అతిధులు ఆత్మీయుల మధ్య ఎంతో ఘనంగా మ్యూజికల్ నైట్ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కోటి 320 డి జోన్ చైర్మన్ డా. రమణారావు ఆధ్వర్యంలో ప్రముఖులు జ్యోతి ప్రచురణ గావించారు అనంతరం వివిధ రంగాలలో నిష్ణాత్తులైన ప్రముఖ సంఘ సేవకులు లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ 320డి వాళ్ళు చేసిన సేవలు అమోఘమని కొనియాడారు ఈ సందర్భంగా జోన్ చైర్మన్ డాక్టర్ రమణారావు మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిధులకు ఆత్మీయులకు ప్రముఖులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు లైన్స్ క్లబ్ హైదరాబాద్ కోటి 320 డి సభ్యులు అందరు కలిసి ఫండ్ రైజింగ్ కార్యక్రమాన్ని చేపట్టామని ఇందులో వచ్చిన ధనాన్ని ఫిక్స్ డిపాజిట్ చేసి దానిపై వచ్చిన ధనాన్ని మంచి మంచి సేవ కార్యక్రమాలకు ఉపయోగించవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ గురుస్వామి, సెక్రటరీ లైన్ పి ఆర్ విటల్ రావు , ట్రెజరర్ లైన్ వివిఎస్ ప్రసాద్, లైన్ మరియు లియో సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సురవరం కు కన్నీటి వీడ్కోలుకు కదలిన సిపిఐ నేతలు

ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా
సిపిఐ అగ్రనేత మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు ఈరోజు హైదరాబాదులో జరగనున్నాయి. ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికేందుకు వనపర్తి పానగల్ మండలాల ముఖ్య నేతలు హైదరాబాద్ తరలి వెళ్లారు. వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే శ్రీ రామ్, వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. సిపిఐ దిగ్గజనేత సుధాకర్ రెడ్డి మరణంతోదేశంలోని వామపక్ష పోరాటాలకు నష్టమన్నారు. కర్నూలు పాఠశాల విద్యాభ్యాసం నుంచి 15 ఏళ్ల వయసులో పోరాటం ప్రారంభించి జీవిత చరమాంకం వరకు కొనసాగించారన్నారు. 84 ఏళ్ల వయసు అనారోగ్య స్థితిలోనూ ఎర్రచొక్క ధరించి కమ్యూనిస్టు పార్టీ సభలకు హాజరై సందేశం ఇవ్వడం



పార్టీ పట్ల ఆయన నిబద్ధతను అంకితభావాన్ని తెలియజేస్తుందన్నారు. దేశంలో కమ్యూనిస్టుల చీలిక వల్ల ప్రజా వ్యతిరేక మతతత్వ శక్తులు బలపడి పేద వర్గాలకు తీవ్ర నష్టం కలిగించిందనే భావనతో ఐక్యత కోసం తపించారన్నారు. సమ సమాజ స్థాపన, కమ్యూనిస్టుల ఐక్యత ఆయన ఆశయమని సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయటమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి కాగలదన్నారు. ఆయన మరణం దేశంలోని పాలు ప్రధాన పార్టీల నేతలతో పాటు సామాన్య కార్యకర్త ప్రజలను సైతం కదిలించిందన్నారు. ఫలితంగా జిల్లాలో పార్టీ ఉన్న ప్రతి గ్రామంలో, లేని గ్రామాల్లోనూ శనివారం నివాళులు అర్పించారన్నారు. ప్రజలకు కార్యకర్తలకు ఆయన పట్ల గల ప్రేమకు అభిమానానికి నిదర్శనం అన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య వనపర్తి జిల్లా గౌరవాధ్యక్షులు మాజీ సర్పంచ్ కళావతమ్మ, జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, మాజీ ఉప సర్పంచ్ కాకం బాలస్వామి పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ,సిపిఐ పాన్గల్ మండల కార్యదర్శి డంగు కురుమయ్య కేతేపల్లి గ్రామ శాఖ కార్యదర్శి చిన్న నారాయణ, తెల్లరాల్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి సహదేవుడు, మాజీ వార్డ్ సభ్యుడు లక్ష్మీనారాయణ, కాకం రాముడు, కురువ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో అట్టహాసంగా నగర సంకీర్తన



జహీరాబాద్, ప్రజా స్వేచ్ఛ
జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నిర్వహించిన 169 వ నగర సంకీర్తన అట్టహాసంగా జరిగింది. స్థానిక శ్రీరామ మందిరంలో ఉదయం 6 గంటలకే శ్రీకృష్ణ భక్తులు చేరుకొని హరేకృష్ణ మహమంత్రాన్ని జపించారు. శ్రీల ప్రభుపాదుల వారి ప్రార్థనతో శోభాయాత్ర ప్రారంభమై శ్రీరామ్ మొహల్లా, నాగులకట్ట రోడ్డు మీదుగా సాగింది. భగవంతుడి కీర్తనలకు భక్తులునృత్యాలు చేస్తూ భక్తి పారావశ్యంలో మునిగిపోయారు.మృదంగ వాయిద్యాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ కృష్ణ భక్తి భావంలో తెలియాడారు. అనంతరం శ్రీరామ మందిరంలో శ్రీరాముడి దివ్య మంగళ రూపాన్ని దర్శిస్తూ ఆలపించిన కీర్తనలు అహుతులను మైమరిపించాయి. సాంప్రదాయ వస్త్రాధారణలో విచ్చేసిన భక్తులకు ఉప్పిట్ టిఫిన్స్, స్వస్తిక్ రెస్టారంట్ వారు ప్రసాద వితరణ చేశారు. ఈ నెల 31 న వచ్చే ఆదివారం నగర సంకీర్తన కార్యక్రమం శ్రీ మాణిక్ ప్రభు వీధిలోని హనుమాన్ మందిర్ ప్రాంగణంలో జరుగుతుందని నిర్వాహకులు వివరించారు. ఇదిలా ఉండగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో 134 వ పల్లె సంకీర్తన భక్తుల కోలాహలం మధ్య సంబరంగా జరిగింది. గ్రామ ఆంజనేయ స్వామి ఆలయం నుండి శోభయాత్ర ప్రారంభమై గ్రామ పురవీధులను కలియ తిరుగుతూ సంకీర్తన నిర్వహించారు. చిన్నారులు, మహిళలు హరేకృష్ణ మహమంత్రాన్ని జపిస్తూ ఊరేగింపుగా కీర్తనలు జరిపారు. ఇటు జహీరాబాద్ పట్టణం తో పాటు హుగ్గెల్లి గ్రామంలో ప్రతి ఆదివారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోవడం ఆనవాయితీగా జరుగుతూనే ఉంది.

# కమ్యూనిస్టు యోధుడికి సిపిఐ నాయకుల ఘన నివాళులు ఘన నివాళులు

ప్రజా స్వేచ్ఛ గోదావరిఖని న్యూస్
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)మాజీ ప్రధాన కార్యదర్శి ,మాజీ ఎంపీ కమ్యూనిస్టు దిగ్గజం కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారి పార్థివ దేహానికి సిపిఐ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్ , గౌతమ్ గోవర్ధన్ ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి మానస్ కుమార్ , మార్కపురి సూర్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్లు సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దుంభవన్లో ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే రాజకీయాల్లో అడుగుపెట్టిన సురవరం సుధాకర్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ లో పట్టణ శాఖ కార్యదర్శి స్థాయి నుండి అంచలంచెలుగా ఎదుగుతూ ఏఐఎస్ఎఫ్ జాతీయ కమిటీలకు నాయకత్వం వహించడంతో పాటు సిపిఐ కర్నూలు



జిల్లా కార్యదర్శి గా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేయడంతో పాటు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా రెండుసార్లు ఎన్నిక కావడమే కాకుండా భారత కమ్యూనిస్టు పార్టీ ఉప ప్రధాన కార్యదర్శిగా అలాగే ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి భారతదేశ రాజకీయాలపై తనదైన ముద్రవేసిన గొప్ప నాయకులను సురవరం సుధాకర్ రెడ్డి అని అన్నారు.అనేక భాషల మీద పట్టుతో పాటు కమ్యూనిస్టు వామపక్ష భావజాలాన్ని భారతదేశంలో విస్తరింప చేయడంతో పాటు భారతదేశ ప్రభుత్వంలో కమ్యూనిస్టుల పాత్రను కీలకంగా మలిచిన గొప్ప వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అని ఉన్నారు. అనేక భాషల్లో ఉపన్యాసం చేయగలిగిన సుధాకర్ రెడ్డి ఉపన్యాసానికి వేలాదిమంది యువత ఆకర్షితులై కమ్యూనిజం వైపు వామపక్ష భావజాలం వైపు రావడమే కాకుండా జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులుగా ఎదిగిన నాయకులు ఉన్నారని వారు అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం భారతదేశ వామపక్ష ఉద్యమానికి తీరని లోటని రాబోయే కాలంలో సుధాకర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పోరాడాలని పిలుపునిచ్చారు.

## డబుల్ రోడ్డు విస్తరణ కోసం ఎమ్మెల్యేకు వినతి


**సానుకూలంగా స్పందించిన స్థానిక ఎమ్మెల్యే...**



పాపన్నపేట, ప్రజా స్వేచ్ఛ
మండల కేంద్రమైన పాపన్నపేట నుంచి కొంపల్లి వరకు రోడ్డు విస్తరణ మరియు కొత్తపల్లి వంతెన వద్ద పెండింగ్ లో ఉన్న రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మండల పార్టీ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే రోహిత్ రావుకు వినతి పత్రం అందజేశారు. పాపన్నపేట నుంచి కొంపల్లి వరకు పది కిలోమీటర్ల సింగిల్ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, అనేక మూలమలుపులు ఉండడం వలన మండల కేంద్రానికి రాకపోకలు సాగించే ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే స్పందించినట్లు వారు తెలిపారు. దాంతో పాటు కొత్తపల్లి వంతెన వద్ద పెండింగ్ లో ఉన్న రోడ్డు నిర్మాణానికి సైతం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, పార్టీ నాయకులు బాబర్, డీలర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గద్వాల మున్సిపాలిటీలోని – వీధుల్లో వెలగని విద్యుత్ దీపాలు

**ఇబ్బంది పడుతున్న గద్వాల పట్టణవాసులు**
**ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం**
**నిధులు లేవంటున్న అధికారులు**



జోగులాంబ గద్వాల జిల్లా(ప్రజా స్వేచ్ఛ)
గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో అంధకారం నెలకొన్నది. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ఓ వైపు భారీగా కురిసిన వర్షాలతో ఏర్పడిన గుంతల రోడ్లు, మరోవైపు లైట్లు వెలగక చీకటి కమ్ముకోవడంతో ఎప్పుడూ ఏం జరుగుతుందోనని జనం భయపడుతున్నారు. భీంనగర్ లో రోజుల తరబడి వీధి దీపాలు వెలగడం లేదని మున్సిపాలిటీ ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బందిని అడిగితే కొత్త లైట్లు లేవు, లైట్లు రిపేర్‌కు ఇచ్చాం, రేపు, ఎల్లుండి వచ్చి పెడుతామని సమాధానం ఇస్తున్నారని పట్టణవాసులు చెబుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు వీధుల్లో వరద ప్రవహించడంతో గుంతలమయంగా మారిన రోడ్లతో పాటు పశువులు రోడ్లపై ఉండడంతో చీకట్లో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గతంలో తమ సమస్యలను పాలకులకు విన్నవించి పరిష్కరించే అవకాశం ఉండగా.. మున్సిపల్ పాలకవర్గ పదవీకాలం ముగియడంతో ఎవరికి చెప్పినా సమస్యలు పరిష్కారం కావడం లేదని పట్టణ ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొన్నటి వరకు విధులు నిర్వహిస్తున్న ధశరథ్ ఏనాడు పట్టించుకోలేదు. ఆయన ఇటీవల బదిలీ పై వెళ్లడంతో ఆయన స్థానంలో వచ్చిన జానకీరామ్ సాగర్ అయిన మున్సిపాలిటిలో నెలకొన్న సమస్యలపై స్పందించి పరిష్కరిస్తారని పట్టణ ప్రజలు ఆశిస్తున్నారు.

## ఘనంగా మాజీ మంత్రి మరి శశిధర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలు



బేగంపేట్ ,ప్రజా స్వేచ్ఛ
మాజీ మంత్రి బిజెపి సీనియర్ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి 76 జన్మదిన వేడుకలు బేగంపేట బిజెపి పార్టీ కార్యాలయంలో అతిథులు ఆత్మీయ మధ్య ఎంతో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బండారు లక్ష్మణ్ , మహిళా విభాగం బిజెపి సీనియర్ లీడర్ ఆకుల విజయ కార్పొరేటర్లు డివిజన్ ప్రెసిడెంట్లు పాల్గొని మరి శశిరేఖతో కేక్ కట్ చేయించి ఆయనకు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ నా పుట్టినరోజు వేడుకలు ఇంత ఘనంగా జరిపిన పార్టీ శ్రేణులకు పెద్దలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా సోతుకు సుదర్శన్ జన్మదిన వేడుకలు



మందమర్రి ప్రజా స్వేచ్ఛ
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొతుకు సుదర్శన్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ, మహిళా, యువజన కాంగ్రెస్, సేవాదళ్,ఎన్,ఎస్, యు,ఐ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.. మందమర్రి పట్టణంలోని బస్టాండ్ ఏరియాలో ఆదివారం సాయంత్రం సుదర్శన్ జన్మదినని పుష్కరించుకొని కేక్ కట్ చేసి టపాసులు పేలుస్తూ వేడుకలు నిర్వహించారు.. అనంతరం పూలు,శాలువాలతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉపేందర్ గౌడ్, కడారి జీవన్,కడారి వీరస్వామి,కదలి శ్రీనివాస్,పోలు శ్రీనివాస్, లూథర్,మంకు రమేష్, నెరవేట్ల శ్రీనివాస్,హాఫీస్, ఎండి జమీల్, సుకూర్, మంద తిరుమలరెడ్డి,గజ్జెల్లి లక్ష్మణ్,బండి శంకర్,కనకం రాజు,మాయ తిరుపతి ఎర్ర రాజు, బీరయ్య,సోతుకు ఉదయ్,చిధరల సతీష్, వీరన్న,డాక్టర్ లింగయ్య, రాయబారపు కిరణ్,గణేష్, శశి ధర్,రాజేష్,నాంపల్లి వేణు,గట్ల సారంగపాణి, ఆడెపు వేణు,నిజాం తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలో వ్యవస్థలను నియంత్రిస్తామంటే సహించం: సీఎం రేవంత్





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ
తమ ప్రభుత్వం నుంచి సినిమా పరిశ్రమకు పూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. సినిమా పరిశ్రమలో చక్కటి పని వాతావరణం ఉండాలని సూచించారు. సినిమా కార్మికులను కూడా పిలిచి మాట్లాడుతానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సినిమా పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. సినిమా పరిశ్రమకు మానిటరింగ్ అవసరమని సూచించారు. పరిశ్రమకు ఏం కావాలో ఒక కొత్త పుస్తకాన్ని రాసుకుందామని చెప్పుకొచ్చారు. పరిశ్రమలో వ్యవస్థలను నియంత్రిస్తామంటే తమ ప్రభుత్వం సహించదని.. అందరూ చట్ట పరిధిలో పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డిని తెలుగు సినిమా నిర్మాతలు, దర్శకులు కలిశారు. వారితో పాటు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు ఉన్నారు. నిర్మాతలు అల్లు అరవింద్, డి.సురేష్ బాబు, జెమిని కిరణ్, స్రవంతి రవికిశోర్, నవీన్ ఎర్నేని, వంశీ, బాపినీడు, డీవీవీ దానయ్య, వంశీ, గోపీ, చెరుకూరి సుధాకర్, సాహు, అభిషేక్ అగర్వాల్, విశ్వ ప్రసాద్, అనిల్ సుంకర, శరత్ మరార్, ఎన్వీ ప్రసాద్, ఎస్కేన్, రాధామోహన్, దాము, దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్, బోయపాటి శ్రీనివాస్, కొరటాల శివ, సందీప్ రెడ్డి వంగా, వంశీ పైడిపల్లి, అనిల్ రావిపూడి, వెంకీ కుడుముల, తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

**సినిమా పరిశ్రమకు పూర్తి సహకారం...**

'సినిమా పరిశ్రమలో చక్కటి పని వాతావరణం ఉండాలి. సినిమా కార్మికులను కూడా పిలిచి మాట్లాడుతా. ప్రభుత్వం నుంచి సినిమా పరిశ్రమకు పూర్తి సహకారం ఉంటుంది. పరిశ్రమలోకి కొత్తగా వచ్చే వారికి నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలి. పరిశ్రమలో వివిధ అంశాల్లో నైపుణ్యాల పెంపు కోసం ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. స్కిల్ యూనివర్సిటీలో సినిమా పరిశ్రమ కోసం కావాల్సిన ఏర్పాట్లు చేస్తాం. తెలంగాణలో ముఖ్యమైన పరిశ్రమ సినిమా పరిశ్రమ. పరిశ్రమలో వివాదం వద్దనే కార్మికుల సమ్మె విరమణకు చొరవ చూపించాను. పరిశ్రమలో నిర్మాతలు, కార్మికుల విభాగంలో సంస్కరణలు అవసరం. కార్మికుల విషయంలో నిర్మాతలు మానవత్వంతో వ్యవహారించాలి. నిర్మాతలు, కార్మికులు, ప్రభుత్వం కలిసి ఒక పాలసీ తీసుకువస్తే బాగుంటుంది. సినీ కార్మికులను, నిర్మాతలను కూడా మా ప్రభుత్వం కాపాడుకుంటుంది. పరిశ్రమ విషయంలో నేను న్యూట్రల్‌గా ఉంటా. హైదరాబాద్‌లో అంతర్జాతీయ సినిమాల చిత్రీకరణ కూడా జరుగుతోంది. తెలుగు సినిమాల చిత్రీకరణ ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలోనే జరిగేలా చూడాలి. అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా పరిశ్రమను ఉంచడమే నా ధ్యేయం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# రైతులకు యూరియాను అందుబాటులో ఉంచాలి

**రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు**
**దేవిరెడ్డి అశోక రెడ్డి**



మాద్గులపల్లి/ప్రజా స్వేచ్ఛ
మాడుగుల పల్లి సిపిఐఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర మూడో రోజు దిగ్విజయంగా కొనసాగుతోంది యాత్రలో భాగంగా మూడవరోజు బొమ్మకల్ మొదలై భీమనపల్లి మీదుగా చర్లగూడెం కల్వల పాలెం పాములపాడు పోరెడ్డిగూడెం చిరుమర్తి గ్రామాలలో వ్యవసాయ పంటలకు సంబంధించి కొంతమంది రైతులు మొదటిసారి యూరియా వేయడానికి సిద్ధంగా ఉన్నారు మరియు ముందు గా వ్యవసాయ పనులు ముగించుకున్న వరి పొలాలు పెట్టినటువంటి రైతులకు రెండోసారి యూరియా వేయడానికి అట్టి రైతులకు యూరియా అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు వరి చేలకు యూరియా వేసే సమయంలో వేయకుండా అదును తప్పి వేయడం వలన పంట దిగుబడి తక్కువగా వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాబట్టి వ్యవసాయ అధికారులు తక్షణమే యూరియాని మండల వ్యాప్తంగా అన్ని పిఏసిఎస్ అనుబంధ సంఘాలకు యూరియాని సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు అదేవిధంగా ఆయా గ్రామాలలో యాత్ర బృందానికి వచ్చిన సమస్యలను కూడా వివరిస్తూ బొమ్మకల్ నుండి చర్లగూడెం చర్లగూడెం మీదుగా కలివెలపాలెం వరకు గత 20 నుండి 30 సంవత్సరాల మధ్యలో బీటీ రోడ్డు ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి రోడ్డు అనేక దిక్కుల గుంతల మయంగా మారి ప్రమాదాలు జరిగి ప్రమాదం ఉన్నది కావున వాటిని సంబంధిత అధికారులు తక్షణమే అట్టి గుంటలు పూడ్చడం చేసి ప్రయాణికులను కాపాడవలసిందిగా కోరారు. మరియు ఆయా గ్రామాలలో ముఖ్యంగా మిషన్ భగీరథ నీళ్లు ప్రతిరోజు రావడం లేదని యాత్ర బృందానికి తెలియజేయడం జరిగింది ప్రతిరోజు మిషన్ భగీరథ నీళ్లు వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కల్వలపాలెం గ్రామంలో వ్యవసాయ అవసరాలకు కరెంటు సుమారు 15 నుండి 16 గంటలు ఇస్తున్నారని రైతులు వాపోయారు చర్లగూడెం నుండి పోరెడ్డిగూడెం అడ్డరోడ్డు వరకు గతంలో వేసిన కంకర రోడ్డు పూర్తిగా కంకర తేలి గుంతల మయంగా మారి కాలి నడకన రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే విధంగా కూడా లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు మరియు చర్లగూడెంలో కనీసం కరెంటు కూడా లేనటువంటి దుస్థితి ఏర్పడదని వారికి ఇందిరమ్మ ఇండ్లలో ప్రత్యేక కోట ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని తక్షణమే ఆ చెంచుల కాలనీలో కరెంటు ఏర్పాటు చేయాలని కోరారు ఈ యొక్క యాత్ర బృందంలో మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ పుల్లెంల శ్రీకర్, వెంకటాచారి, మండల కమిటీ సభ్యురాలు నాగమణి, సుధాకర్ రెడ్డి, మరియు మమత తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు కోసం తపస్ నిరసన.. సీఎం దృష్టికి వినతిపత్రం



కరీంనగర్,ప్రజా స్వేచ్ఛ
సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలన్న డిమాండ్‌తో తపస్ ఆధ్వర్యంలో జిల్లాలో నిరసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి పాఠశాల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిరసన తెలిపారు. మండల తహసీల్దారుల ద్వారా, జిల్లా అదనపు పాలనాధికారి లక్ష్మీ కిరణ్ ద్వారా ముఖ్యమంత్రి కి వినతిపత్రాలు పంపించారు. జీవో నం. 28ను "చీకటి జీవో"గా అభివర్ణించిన కట్ట రాజేశ్వర్, అన్నమనేని తిరుపతిరావు తదితరులు, ఎన్నికల హామీని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలోని అన్ని మండలాల్లో తపస్ నేతలు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజినెస్

# ఐఫోన్ 17 సిరీస్ లాంచ్ తేదీ అదేనా? ఆపిల్ ఆ పోస్ట్‌ను ఎందుకు డిలీట్ చేసింది!

టెక్ దిగ్గజం ఆపిల్ తన కొత్త ఐఫోన్ 17 లైనప్‌ను త్వరలో లాంచ్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఇప్పుడు కంపెనీ చేసిన పొరపాటు కారణంగా ఈ లైనప్ లాంచ్ తేదీ వెల్లడైంది. కంపెనీ ఆపిల్ టీవీ యాప్‌లో ఈవెంట్ ఆహ్వానాన్ని పోస్ట్ చేసింది. కొత్త ఐఫోన్ సిరీస్ లాంచ్ తేదీ వెల్లడించింది. అయితే, తర్వాత కంపెనీ ఈ పోస్ట్‌ను తొలగించింది. కానీ అప్పటికి ఆపిల్ తదుపరి కొత్త ఫోన్‌ను ఏ తేదీన తీసుకురాబోతోందో తెలిసింది. ఆపిల్ ఈవెంట్ ఆహ్వానం ప్రకారం.. కంపెనీ కొత్త లైనప్‌ను సెప్టెంబర్ 9న ప్రారంభిస్తుంది. సాధారణంగా ఆపిల్ ఆగస్టు చివరి నాటికి తన ఈవెంట్‌ను ప్రకటిస్తుంది. అటువంటి పరిస్థితిలో ఈవెంట్ తేదీని వెల్లడించడం కంపెనీ పొరపాటు కావచ్చు లేదా అది బాగా ఆలోచించిన వ్యూహం కూడా కావచ్చు. అయితే లాంచ్



తేదీని కంపెనీ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. కంపెనీ 4 కొత్త ఐఫోన్‌లను విడుదల చేస్తుంది. ఆపిల్ ప్రతి సంవత్సరం సెప్టెంబర్‌లో తన కొత్త ఐఫోన్ సిరీస్‌ను విడుదల చేస్తుంది. టెక్ ప్రపంచం ఈ లాంచ్ ఈవెంట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇప్పటివరకు కంపెనీ అధికారికంగా దాని ఆఫర్ గురించి ఏమీ చెప్పలేదు. కానీ నివేదికలు, లీక్‌ల ప్రకారం ఆపిల్ ఈసారి నాలుగు కొత్త ఐఫోన్‌లను ప్రవేశపెడుతుందని వెల్లడైంది. కొత్త లైనప్‌లో ఐఫోన్ 17, ఐఫోన్ 17 ఎయిర్, ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17 ప్రో మాక్స్ ఉంటాయి. ఐఫోన్‌తో పాటు ఆపిల్ వాచ్. నెక్స్ట్ జనరేషన్ ఎయిర్‌బడ్స్ కూడా ఈ ఈవెంట్‌లో లాంచ్ అవుతాయని భావిస్తున్నారు. ఈసారి ఆపిల్ ఐఫోన్ లైనప్ నుండి ప్లస్ మోడల్‌ను తొలగించి దాని స్థానంలో ఐఫోన్ 17 ఎయిర్‌ను విడుదల చేస్తుంది. ఇది కంపెనీ ఇప్పటివరకు అత్యంత సన్నని ఐఫోన్ అవుతుంది. దీని ధర ప్లస్ మోడల్ కంటే కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. దీనిని మార్కెట్లో దాదాపు రూ. 94,900 ధరకు విడుదల చేయవచ్చని అంచనా.

# మొరాయించిన ఎయిర్‌టెల్ సేవలు..

### కంపెనీపై యూజర్ల ఆగ్రహం..!

భారతీ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ మరోసారి మొరాయించింది. ఈ సారి బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ సహా పలు కీలక నగరాల్లో ప్రభావం కనిపించింది. ఈ నెల 8న ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో ఎయిర్‌టెల్, జియో నెట్‌వర్క్ నిలిచిపోయిన విషయం తెలిసిందే. దాంతో కాల్స్, ఎస్ఎంఎస్, ఇంటర్‌నెట్ సేవలు స్తంభించాయి. డౌన్‌డెటెక్టర్ నుంచి వచ్చిన డేటా ప్రకారం.. మధ్యాహ్నం 12:15 గంటల ప్రాంతంలో ఫిర్యాదులు వచ్చాయి. 7,100 మందికి పైగా వినియోగదారులు ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ పనిచేయడం లేదని పేర్కొన్నారు. ఎయిర్‌టెల్ కస్టమర్ సపోర్ట్ హ్యాండిల్ ఎయిర్‌టెల్ కేర్స్ 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. 'తాత్కాలిక కనెక్టివిటీ సమస్య'గా పేర్కొంది. సమస్యను గంటలోగా పరిష్కారమవుతుందని పేర్కొంది. యూజర్లు తమ మొబైల్స్‌ను రీ స్టార్ట్ చేయాలని కంపెనీ సూచించింది. ఎయిర్ ట్వీట్‌లో 'ఈ అసౌకర్యానికి మమ్మల్ని క్షమించండి. ఈ సమస్య తాత్కాలిక కనెక్టివిటీ అంతరాయం కారణంగా జరుగుతుంది. దాదాపు ఒక గంటలో పరిష్కారమవుతుంది. మీ మొబైల్‌ను ఒకసారి రీస్టార్ట్ చేయండి' అని పేర్కొంది. నెట్‌వర్క్‌లో అంతరాయంపై సోషల్ మీడియా వేదికగా యూజర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఈ రోజు బెంగళూరులో ఎయిర్‌టెల్ ఇంటర్‌నెట్ నిలిచిపోయింది. కంపెనీ వినియోగదారులకు ముందుగానే తెలియజేయకూడదా?' అంటూ ఓ యూజర్ ప్రశ్నించాడు. మరొక యూజర్ 'గత 6 గంటలుగా ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ సేవలు నిలిచిపోయాయి. కాల్స్ రావడం లేదు. ఇంటర్నెట్ కూడా స్తంభించింది. కస్టమర్ కేర్ నుంచి కూడా స్పందన లేదు. దీనిపై TRAI చర్య తీసుకోవాలి' అంటూ డిమాండ్ చేశాడు.

# స్థిరంగా బంగారం ధరలు.. తులం ఎంత అంటే?

పెళ్లీల సీజన్, పండుగలు కూడా రానుండటంతో చాలా మంది ఇప్పటి నుంచే తమకు కావాల్సిన బంగారు ఆభరణాలు చేయించుకోవడానికి ఆసక్తి చూపుతుంటారు. కానీ ఈ మధ్య బంగారం ధరలు అనేవి విపరీతంగా పెరుగుతూ అందరికీ షాకిస్తున్నాయి. అయితే ఆగస్టు 24న బంగారం ధరలు ఎలాంటి మార్పులేదు. గోల్డ్ రేట్స్ నేడు స్థిరంగా ఉన్నాయి. ఆగస్టు 24 ఆదివారం రోజున 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,01,620 గా ఉంది. అదే విధంగా 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 93,150 గా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 93,150 వద్ద ఉంది. విజయవాడలో 24




క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 93,150 వద్ద ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 93,150 వద్ద ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 93,150 వద్ద ఉంది.

మరో వైపు నేడు వెండి ధరలు కూడా స్థిరంగా ఉన్నాయి. మార్కెట్‌లో కేజీ వెండి ధర రూ. 1,30,000గా ఉంది. ఈరోజు ఆది వారం బంగారం, వెండి ధరల్లో ఎలాంటి మార్పు లేదు.

# అంతర్జాతీయ క్రికెట్‌కు పుజారా గుడ్‌బై..

## స్పోర్ట్స్

### హెడ్‌కోచ్ గంభీర్ సహా ఎవరు ఏమన్నారంటే..?


భారత జట్టు సీనియర్ బ్యాట్స్‌మెన్ ఛతేశ్వర్ పుజారా అంతర్జాతీయ క్రికెట్‌కు ఆదివారం వీడ్కోలు ప్రకటించాడు. సోషల్ మీడియా వేదికగా క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు వెల్లడించాడు. భారత జెర్సీ ధరించడం, జాతీయ గీతం పాడడం, ప్రతిసారీ మైదానంలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడం తనకు ఎంత ప్రత్యేకమైనదో మాటల్లో చెప్పలేనని.. కానీ ప్రతిదానికి ముగింపు ఉంటుందని.. భారత క్రికెట్ నుండి రిటైర్ కావాలని నిర్ణయించుకున్నానని పేర్కొన్నారు. ఇటీవల ఇంగ్లాండ్ పర్యటనలో పుజారా కామెంటేటర్‌గా కనిపించిన విషయం తెలిసిందే. ఇక పుజారా చివరిసారిగా జూన్ 2023లో ఇంగ్లండ్‌లోనే చివరి టెస్ట్ ఆడాడు. ఓవల్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023 ఫైనల్ మ్యాచ్ ఆఖరిది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా భారత జట్టును ఓడించింది. పుజారా తన అంతర్జాతీయ కెరీర్‌లో 103 టెస్టులు, ఐదు వన్డేలు ఆడాడు. టెస్టుల్లో 176




ఇన్నింగ్స్‌లలో 43.61 సగటుతో 7,195 పరుగులు చేశాడు. ఇందులో 19 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అత్యుత్తమ స్కోరు 206 పరుగులు కాగా.. వన్డేల్లో అతను 39.24 సగటుతో 51 పరుగులు చేశాడు. పుజారా ఐపీఎల్‌లో 30 మ్యాచ్‌లు ఆడాడు. 22 ఇన్నింగ్స్‌లలో అతను 99.75 స్ట్రయిక్ రేట్‌తో 390 పరుగులు చేశాడు. ఇందులో ఒక హాఫ్ సెంచరీ కూడా ఉంది. క్రికెట్‌కు వీడ్కోలు పలికిన పుజారాకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. టీమ్ ఇండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ తుఫాను వచ్చినప్పుడు అండగా నిలిచాడని.. ఆశలు సన్నగిన్నలుతున్నప్పుడు పోరాడాడని గంభీర్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ప్రముఖ క్రికెట్ వ్యాఖ్యాత హర్షా బొగ్లే స్పందిస్తూ.. భారత క్రికెట్‌కు పుజారా చిహ్నంగా నిలుస్తాడని పేర్కొన్నారు. అతనో పోరాట యోధుడని.. గౌరవప్రదమైన క్రికెట్ ఆడాడని పేర్కొన్నారు. మైదానంలో ప్రతిసారీ భారత్ కోసం తనవంతు కషి చేశాడని.. భారత అభిమానులు ఈ రోజు ఎక్కడ ఉన్న లేచి నిలబడి చప్పట్లు కొడుతారని పేర్కొన్నారు. మాజీ క్రికెటర్ వసీం జాఫర్ మాట్లాడుతూ భారత క్యాప్ ధరించి సాధించిన దానికి చాలా గర్వపడాలని.. భవిష్యత్ బాగుండాలంటూ శుభాకాంక్షలు తెలిపారు. పుజారా రిటైర్మెంట్‌పై బీసీసీఐ సైతం స్పందించింది. భారత్‌కు ప్రాతినిథ్యం వహించిన అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడని పేర్కొంది.

# ఆసియా కప్ ముంగిట గంగూలీకి కీలక బాధ్యతలు..

### దానికి కారణం ఇదే!



టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీకి ఒక పెద్ద బాధ్యత అప్పగించారు. దక్షిణాఫ్రికా టీ20 లీగ్ SA 20లో ఆడనున్న ప్రిటోరియా క్యాపిటల్స్ జట్టుకు అతన్ని హెడ్ కోచ్‌గా నియమించారు. ఐపీఎల్ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఈ జట్టు అనుబంధం. ఈ రెండు జట్ల యజమానులు JSW స్పోర్ట్స్, GMR. ప్రపంచంలోని చాలా లీగ్‌ల పేర్లను ఐపీఎల్ ఫ్రాంఛైజీల పేర్ల ఆధారంగానే పెట్టారు, ఆయా జట్లను కూడా ఐపీఎల్ ఫ్రాంఛైజీల యజమానులే కొనుగోలు చేశారు.

**సౌరవ్ గంగూలీ హెడ్ కోచ్‌గా బాధ్యతలు**

ప్రిటోరియా క్యాపిటల్స్ తమ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో గంగూలీని కొత్త హెడ్ కోచ్‌గా ప్రకటించింది. "ప్రిన్స్ క్యాపిటల్స్ క్యాంప్‌లో రాయల్ స్టైల్‌ను తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నాడు" అంటూ పోస్ట్ చేశారు. "సౌరవ్ గంగూలీని మా కొత్త హెడ్ కోచ్‌గా ప్రకటించడం మాకు చాలా సంతోషంగా ఉంది" అని కూడా ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. గంగూలీ గతంలో ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ డైరెక్టర్‌గా పనిచేశారు. అయితే, ఒక జట్టుకు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టడం ఇదే మొదటిసారి.

SA20 లీగ్‌లో 13 మంది భారతీయ క్రికెటర్లు

దక్షిణాఫ్రికాలో ఈ టీ20 లీగ్ నాలుగో సీజన్ జరుగుతోంది. ఈ లీగ్ కోసం 13 మంది భారతీయ ఆటగాళ్లు కూడా తమ పేర్లు నమోదు చేసుకున్నారు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిన లేదా భారత్, ఐపీఎల్‌కు ఆడటానికి నిరాకరించిన ఆటగాళ్లు మాత్రమే విదేశీ లీగ్‌లలో ఆడటానికి అర్హులు. ఈసారి ఈ లీగ్‌లో పీయూష్ చావ్లా కూడా ఆడతారని సమాచారం. ఈ సీజన్ కోసం ఆటగాళ్ల వేలం సెప్టెంబర్ 9న జరగనుంది. అదే రోజు ఏసియా కప్ కూడా మొదలవుతుంది. గతంలో దినేష్ కార్తిక్ ఈ లీగ్‌లో ఆడిన మొదటి భారతీయ ఆటగాడు.

# శ్రేయస్ అయ్యర్ ఫ్యాన్స్‌కు డబుల్ గూస్‌బంప్స్.. ఆ రూల్‌తో ఆసియా కప్‌లో ఆడొచ్చట

ఆసియా కప్ 2025 కోసం భారత జట్టును ప్రకటించారు. అయితే, ఈ జట్టులో అద్భుతమైన బ్యాట్స్‌మెన్ శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదు. ఈ నిర్ణయం చూసి చాలామంది అభిమానులు ఆశ్చర్యపోయారు. శ్రేయస్ అయ్యర్‌కు టీమిండియాలో తప్పకుండా చోటు లభిస్తుందని అందరూ భావించారు కానీ అలా జరగలేదు. అయితే, జట్టును ప్రకటించిన తర్వాత కూడా శ్రేయస్ అయ్యర్‌కు స్క్వాడ్‌లో చేరే అవకాశం ఉంది. ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం.. శ్రేయస్ అయ్యర్‌తో పాటు యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్ వంటి ఆటగాళ్లు కూడా జట్టులోకి వచ్చే అవకాశం ఉంది.

**శ్రేయస్ అయ్యర్‌కు ఛాన్స్ ఎలా?**

ఏసీసీ నిబంధనల ప్రకారం, ఒకవేళ ఏదైనా జట్టులోని ఏ ఆటగాడైనా గాయపడితే, లేదా జట్టు మేనేజ్‌మెంట్ మరొక ఆటగాడిని తీసుకోవాలని భావిస్తే, వారి స్థానంలో మరొక ఆటగాడిని తీసుకోవచ్చు. ఈ




నియమం ప్రకారం.. స్టాండ్‌బై జాబితాలో ఉన్న ఆటగాళ్లను మాత్రమే తీసుకోవాలని లేదు. స్టాండ్‌బై జాబితాలో లేని ఆటగాళ్లకు కూడా జట్టులో చోటు లభించవచ్చు.

ఈ నిబంధనను బట్టి టోర్నమెంట్‌కు ముందు లేదా ఆసియా కప్ 2025 జరుగుతున్నప్పుడు భారత్ జట్టులోని ఏదైనా ఆటగాడు గాయపడితే, అతని స్థానంలో శ్రేయస్ అయ్యర్‌కు అవకాశం దక్కవచ్చు.

**శ్రేయస్ అయ్యర్ టీ20 ప్రదర్శన**

టీ20 క్రికెట్‌లో శ్రేయస్ అయ్యర్ ప్రదర్శన ఎప్పుడూ అద్భుతంగా ఉంటుంది. అతను తన బ్యాటింగ్‌తో అభిమానుల హృదయాలను గెలుచుకున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో కూడా శ్రేయస్ అయ్యర్ పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అతని కెప్టెన్సీలో జట్టు 2025 సీజన్ ఫైనల్‌కు చేరుకుంది. బ్యాటింగ్‌లోనూ అయ్యర్ తన సత్తా చూపించాడు. 17 మ్యాచ్‌లలో 50.33 సగటుతో 604 పరుగులు చేశాడు. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని హయ్యాస్ట్ స్కోరు 97 నాటౌట్.

టీ20 క్రికెట్‌లో భారతదేశం తరపున అతను ఇప్పటివరకు 51 మ్యాచ్‌లు ఆడి, 30.66 సగటుతో 1104 పరుగులు చేశాడు. ఇందులో ఎనిమిది అర్ధ శతకాలు ఉన్నాయి, అతని అత్యధిక స్కోరు 74 నాటౌట్. ఓవరాల్‌గా 240 టీ20 మ్యాచ్‌లలో అయ్యర్ 34.08 సగటుతో 6578 పరుగులు చేశాడు. అతని అత్యధిక స్కోరు 147. ఈ ఫార్మాట్‌లో అతను మూడు సెంచరీలు, 43 హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు.




## రూ.100 కోట్ల క్లబ్‌లో విజయ్ సేతుపతి 'సార్ మేడమ్'

తమిళ నటుడు విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'తలైవన్ తలైవి'. తెలుగులో ఈ సినిమాను సార్‌మేడమ్ పేరుతో డబ్ చేశారు మేకర్స్. ఈ చిత్రం తమిళంలో జూలై 25న విడుదల కాగా.. తెలుగులో ఆగష్టు 01న ప్రేక్షకుల ముందుకు వచ్చి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే తాజాగా ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.100 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం ప్రకటించింది. మరోవైపు ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో తమిళంతో పాటు తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహించగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు.



## ఆ ప్రాజెక్ట్ నుంచి పూజా హెగ్డే అవుట్..

### మోనికాతో హిట్టుకొట్టిన వదలని బ్యాడ్ లక్..

హీరోయిన్ పూజా హెగ్డే గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తెలుగు, తమిళం భాషలలో అగ్ర హీరోలందరితో కలిసి నటించి స్టార్ డమ్ సంపాదించుకుంది. తక్కువ సమయంలోనే వరుస సినిమాలతో దూసుకుపోయిన ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు మాత్రం సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. మోడలింగ్ రంగం నుంచి సినిమాల్లోకి వచ్చిన ఈ అమ్మడు.. ముకుంద, ఒక లైలా కోసం సినిమాలతో తెలుగు తెరకు పరిచయమైంది. కెరీర్ మొదట్లో ప్లాపులే అందకున్నప్పటికీ అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది. దీంతో ఈ బ్యూటీకి ఆఫర్స్ క్యూ కట్టాయి. దువ్వాడ జగన్నాథం, అరవింద సమేత, మహర్షి, గద్దలకొండ గణేష్, అలా వైకుంఠపురంలో వంటి చిత్రాలతో వరుసగా హిట్లు అందుకుంది. అయితే వరుస హిట్లే కాదు.. ఆ తర్వాత వచ్చిన ప్లాపులు అమ్మాడి కెరీర్ ను అయోమయంలో పడేశాయి. రాధేశ్యామ్, ఆచార్య, బీస్ట్ చిత్రాలు డిజాస్టర్స్ కావడంతో పూజా సైలెంట్ అయ్యింది.కొన్నాళ్లుగా తెలుగు, తమిళంలో అవకాశాలు తగ్గిపోవడంతో బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. అక్కడ కూడా ప్లాపులే ఎదురుకావడంతో కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉండిపోయింది. ఇక ఇటీవలే రెట్రో మూవీతో సౌత్ లోకి రీఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా సైతం నిరాశపరచడంతో మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చింది. ఇటీవలే రజినీకాంత్ నటించిన కూలీ చిత్రంలో అదరగొట్టింది. ఇందులో మోనికా అంటూ స్పెషల్ పాటలో స్టెప్పులతో ఓ ఊపు ఊపేసింది. ఈ సాంగ్ తెగ ట్రెండ్ కావడంతో మళ్లీ పూజా ఫాంలోకి వచ్చిందని అనుకున్నారు. కానీ అలాంటిదేమి జరగలేదు.తాజాగా ఈ అమ్మడు మరో ప్రాజెక్ట్ ఛాన్స్ కొట్టేసిందని టాక్ వినిపించింది. కానీ ఇప్పుడు ఆ సినిమా సైతం తప్పుకుందట. దుల్కర్ సల్మాన్ హీరోగా రవి నేలకుడితి అనే కొత్త డైరెక్టర్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఈ బ్యూటీని ఎంపిక చేశారు. అయితే ఇప్పుడు వినిపిస్తున్న టాక్ ప్రకారం పూజా ఈ ప్రాజెక్టులో నటించడం లేదట. దీంతో తెలుగులో తిరిగి సత్తా చాటాలనుకున్న పూజా ఆశలు ఆవిరైనట్లే అంటున్నారు.

## 50 ఏళ్ల వయసులో పాతికేళ్ల అమ్మాయిలా..

### ఫిట్నెస్ సీక్రెట్ చెప్పిన శిల్పా శెట్టి..

శిల్పాశెట్టి... సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. తెలుగు, హిందీ భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న ఈ అమ్మడు.. ప్రస్తుతం బుల్లితెరపై పలు రియాల్టీ షోలకు జడ్జిగా వ్యవహరిస్తుంది.ప్రస్తుతం ఆమె వయసు 50 సంవత్సరాలు. ఇప్పటికీ ఏమాత్రం తరగని అందంతో పాతికేళ్ల అమ్మాయిల కనిపిస్తూ జనాలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. యాభై ఏళ్లు దాటినప్పటికీ ఇప్పటికీ స్లిమ్ గా , ఆరోగ్యంగా కనిపించడం వెనకున్న రహస్యాన్ని వెల్లడించింది.తన లుక్, ఫిట్నెస్ కు కారణంగా ఆహారపు అలవాట్లే ప్రధాన కారణమని తెలిపింది. బరువు తగ్గాలనే ఉద్దేశంతో చాలా మంది బ్రేక్ ఫాస్ట్ మానేస్తారని.. కానీ తాను మాత్రం ఆ తప్పు అస్సలు చేయనని తెలిపారు. ఉదయం నిద్రలేచిన వెంటనే ఒక గ్లాస్ గోరువెచ్చని నీటిని తాగడంతో తన డే మొదలవుతుందని తెలిపారు.ఆ తర్వాత కాసేపటికి నాలుగు చుక్కల నోనీ జ్యూస్ తీసుకుంటానని చెప్పారు. ఆపై టేబుల్ స్పూన్ కొబ్బరి నూనెతో ఆయిల్ పుల్లింగ్ తప్పనిసరి అని వివరించారు. బ్రేక్ ఫాస్ట్ లో సీజనల్ ఫ్రూట్స్, బాదం పాలు, మ్యూజ్లీ, ఉడికించిన గుడ్లు తీసుకుంటానని అన్నారు.మధ్యాహ్న భోజనంలో నెయ్యి తప్పనిసరిగా ఉంటుందని.. అయితే తాను పాటించే ఆహార అలవాట్లు అందరికీ సరిపడకపోవచ్చని అన్నారు. వైద్యుల సలహాతోనే డైట్, ఫిట్నెస్ ఫాలో కావాలని అన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో శిల్పా శెట్టి చాలా యాక్టివ్ గా ఉంటున్నారు.



## విశాల్ 35వ సినిమా 'మకుటం' టీజర్ రిలీజ్




ఇటీవల మదగదరాజ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి హిట్ అందుకున్న నటుడు విశాల్ మరో కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన కెరీర్‌లో 35వ చిత్రంగా రాబోతున్న ఈ చిత్రానికి 'మకుటం' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను మేకర్స్ ఖరారు చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆదివారం ఒక ఆసక్తికరమైన టీజర్‌ను విడుదల చేసింది. ఈ సినిమాకు రవి అరసు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో విశాల్‌ను ఒక శక్తివంతమైన పాత్రలో చూపించారు. యాక్షన్ సన్నివేశాలు, గ్రాఫిక్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ చిత్రంలో విశాల్ సరసన దుషారా విజయన్ హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సూపర్ గుడ్ ఫిల్మ్స్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. వారి బ్యానర్‌లో ఇది 99వ చిత్రం.

## కావ్య అందాల సునామీ..

### కుర్రకారుకు ఇక చెమటలే!



ఈ బ్యూటీ 1995 ఆగస్టు 20న మహారాష్ట్రాలో జన్మించింది. ఇక్కడే పోవై లోని బొంబాయి స్కాటిష్ పాఠశాలలో ప్రాథమిక విద్యను పూర్తి చేసి, ఠాకూర్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ కామర్స్ కళశాలలో చేరి డిగ్రీ పూర్తి చేసింది. తర్వాత సినిమాలపై ఉన్న ఇంట్రెస్ట్‌తో మొదట ఈ బ్యూటీ షార్ట్ ఫిల్మ్‌లో నటించింది.కావ్య థాపర్ 2013 మొదట తత్కాల్ అనే హిందీ షార్ట్ ఫిల్మ్‌లో నటించింది. తర్వాత పతంజలి, మేక్ మై ట్రిప్ , కోహినూర్ వంటి సంస్థల్లో అడ్వర్టైజ్ మెంట్ చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత ఈ మాయ పేరేమిటో అనే సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది.ఈ మూవీతో ఈ అమ్మడుకు అంతగా గుర్తింపు రాలేదు కానీ, తర్వాత ఏక్ మిని కథ అనే సినిమా ద్వారా మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ ఓటీటీలో రిలీజ్ అయ్యి, మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇక ఈ ముద్దుగుమ్మ ఈ మూవీ తర్వాత తెలుగులో చాలా సినిమాల్లోనే నటించింది.విశ్వం, డబుల్ ఇస్మార్ట్ సినిమాల్లో నటించి తన అందం, నటనతో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ముఖ్యంగా డబుల్ ఇస్మార్ట్ మూవీతో ఈ అమ్మడుకు మంచి ఫేమ్ వచ్చిందనే చెప్పాలి. ప్రస్తుతం ఈ నటి తెలుగు, తమిళ, కన్న లో పలు సినిమాలతో బిజీగా ఉన్నట్లు తెలుస్తుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ అందాల ముద్దుగుమ్మ తాజాగా, పర్పుల్ కలర్ స్టైలిష్ డ్రెష్ ధరించి తన అంద చందాలతో అందరినీ మాచ చేస్తుంది. కొంటె చూపు చూస్తూ.. తన నవ్వుతో చంపేస్తుంది. దీంతో ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492